

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 259 శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ

మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం

వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి**

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసి--వాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్?ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్?లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్?నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?తో కలిసి సీఎం -

మిగతా3లో


## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




# పేదలకు వైద్య భరోసా

- ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్
- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వాసుపత్రి ఆరోగ్య భరోసా
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఈ క్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు



**అమరావతి**

ప్రాణం మీదికి వచ్చినప్పుడు ప్రాణం నిలబెట్టే వైద్యం అందితే అదే అసలైన వైద్య భరోసా. ఇదే లక్ష్యంతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ వైద్య సిబ్బందితో పేదల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. క్రిటికల్ కేర్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు యత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో విశాల వాతావ రణంలో అధునాతన సాంకేతిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వాసుపత్రిపై కథనం. విశాలమైన హాల్,

- మిగతా3లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి
- పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం
- పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం
- నాడు వైసీపీ నేతలు ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్లు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో

- మిగతా3లో

## గణేశ్ నిమజ్జనాలు.. డీజే వాహనాలను అడ్డుకోవద్దు

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి
- నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



కదిలించే వార్త తెలుగు దినపత్రిక



# కూటమి లోపాలే...వైసీపీకి వరాలా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్య మని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో–ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు



అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

# సింహపురి వైసీపీ నేతల కొత్త రాజకీయం

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు రోజుకొకరు చొప్పున ప్రెస్‌మీట్లు పెట్టి అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో, నిధుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, చేతిలో నిజంగా ఒక్క కాగితమైనా ఉంటే సాక్షి టీవీ మొదలుకుని సోషల్ మీడియా వరకు భూతద్దంలో పెట్టి రోజుకు వందల వార్తలు, రీల్స్‌తో హోరెత్తించే వైసీపీ ప్రచార యంత్రాంగం.. ఆధారాలు ఉన్నాయని సొల్లు చెబుతూంటే.. ఎవరూ నమ్మడం లేదు.సాధారణంగా ఏ రాజకీయ నేతపైనైనా అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజల్లో కొంతైనా చర్చ జరుగుతుంది. కానీ, మంత్రి నారాయణ విషయానికి వస్తే నెల్లూరు ప్రజల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరోపణలను విశ్వసించే పరిస్థితి లేదు. నారాయణ విద్యాసంస్థల ద్వారా వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్వయంగా నిర్మించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చి చిల్లర అవినీతికి పాల్పడతారంటే నెల్లూరు నగర ఓటర్లు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం, వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించే దాతృత్వ స్వభావం ఆయనదని, ప్రజలకు ఎప్పుడూ ఇచ్చే చేతే తప్ప ఆశించే మనస్తత్వం కాదని నగరంలో బలంగా ఒక ముద్ర ఉంది. అటువంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతపై బురదజల్లితే అది తిరిగి ఎదురుదెబ్బే కొడుతుందన్న ప్రాథమిక స్పృహ వైసీపీ నాయకత్వానికి కొరవడింది.ఈ ఆరోపణల వెనుక అసలు ఎజెండా రాబోయే నెల్లూరు నగర పాలక సంస్థ సహా జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలేనని స్పష్టమవుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని స్థానాలను కోల్పోయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ.. కేడర్‌లో స్థైర్యం నింపేందుకు, ఉనికిని చాటుకునేందుకు నారాయణపై టార్గెట్ ఫిక్స్ చేసుకుంది. నగర ఓటర్లలో నారాయణకు ఉన్న పట్టును, అభివృద్ధి రూపకర్తగా ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీయకపోతే కార్పొరేషన్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయం వైసీపీ



నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఎటువంటి పూర్వాపరాలు, పత్రాలు లేకుండా కేవలం మీడియా ముఖంగా మైకులు పట్టుకుని బురదజల్లే సరికొత్త రాజకీయ డ్రామాకు తెరతీశారు.విచిత్రమేమిటంటే.. నారాయణపై అవినీతి మరకలు అద్దాలని చూస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి నాయకుల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటన్నది నెల్లూరు జిల్లా ప్రజలకు తెలియనిది కాదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోర్టు ఫైళ్ల మాయం కేసు నుంచి అక్రమ మైనింగ్, ఇసుక దందాలు, సెటిల్‌మెంట్ల వరకు కాకాణిపై వచ్చిన ఆరోపణలు నెల్లూరు చరిత్రలోనే తీవ్రమైనవిగా నిలిచాయి. మరోవైపు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి, పెత్తనం గురించి స్థానికంగా కథలు కథలుగా చెప్పుకుంటారు. తమ పాలనలో వేల కోట్ల దోపిడీకి తెరతీసి, ప్రజాధనాన్ని స్వాహా చేశారని విమర్శలు ఎదుర్కొంటున్న ఈ నేతలు.. నేడు నారాయణ నీతి గురించి లెక్చర్లు ఇస్తుండటాన్ని చూసి నెల్లూరు పౌర సమాజం విస్మయం చెందుతోంది.నిరాధార ఆరోపణలతో ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయాలనే వ్యూహం కొన్నిసార్లు పనిచేయవచ్చు కానీ, ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తిపై గుడ్డిగా దాడికి దిగితే అది సెల్ఫ్ గోలే. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నారాయణపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం ద్వారా వైసీపీ తన మిగిలిన పరువును కూడా పోగొట్టుకుంటోంది.

# జలాధివాసమైన 5 వారాలకే 'సంగమేశ్వర' శిఖర దర్శనం

**కర్నూలు :** సంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైంది. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం. శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలించడంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.కృష్ణా నదికి వరద నీరు చేరినప్పుడు పూర్తిగా జలాధివాసమయ్యే నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరాలయం.. మళ్లీ వేసవిలోనే బయటకు వస్తుంది. కానీ, ఈ ఏడాది జలాధివాసమైన కొద్ది రోజుల్లోనే దర్శనమివ్వనుంది. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైన సంగతి తెలిసిందే. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఎగువ నుంచి ప్రవాహాలు లేకపోవడం, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల కారణంగా ఆలయ శిఖరం దర్శనమిచ్చినట్లు ఆలయ పురోహితులు చెబుతున్నారుసంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. జలాధివాసం అయ్యాక సాధారణంగా ఐదారు నెలలకు, అంటే వేసవి ప్రారంభంలోనే గానీ ఆలయ శిఖరం కనిపించదు. కానీ ఇప్పుడు నెల రోజుల్లోనే మళ్లీ ఆలయ శిఖరం దర్శనమిచ్చిందని పూజారులు చెబుతున్నారు. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం.శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 120 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ఏడాది



జలాశయం పూర్తిగా నిండకపోవడం, తెలంగాణ వైపు విద్యుదుత్పత్తి చేయడం, ఏపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలిస్తుండటంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు లేనప్పటికీ ఎగువన కురిసిన భారీ వర్షాలకు కృష్ణా నదికి వరదలు రావడంతో ఆ నీరు శ్రీశైలం జలాశయానికి చేరింది. దాంతో శ్రీశైలం జలాశయం నీటితో కళకళలాడింది. ఫలితంగా సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాధివాసం అయింది. జలాధివాసం సందర్భంగా పురోహితులు, ఆలయ అర్చకులు గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో చీర, సారె సమర్పించారు. అయితే, తిరిగి ఇప్పుడు శిఖర దర్శనం కావడంతో జెండా కట్టారు.గతేడాది జూన్ 15వ తేదీన సంగమేశ్వరస్వామి గర్భాలయంలోకి నీరు ప్రవేశించగా.. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నీరు చేరింది. గతేడాది జూన్ 15న స్వామివారు జలాధివాసం కాగా.. మార్చిలో నీరు తగ్గి ఆలయం బయటపడింది. ఈ ఏడాది ఆగస్టు మొదటి వారంలో ఆలయం జలాధివాసం కాగా.. కేవలం ఐదు వారాల్లోనే ఆలయ శిఖరం కనిపించడం గమనార్హం.మార్చి నెలలో కనిపించాల్సిన సంగమేశ్వర ఆలయ శిఖరం.. వర్షాకాలం పూర్తి కాకముందే కనిపించడం ఎల్‌నినో తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పుడే పరిస్థితి ఎలా ఉంటే వేసవిలో పరిస్థితి ఏంటి? ఎల్‌నినో తీవ్రమై వచ్చే వర్షాకాలంలో సరిగా వర్షాలు కురవకపోతే ఎలా ఉంటుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. జలాధివాసమైన ఐదు వారాలకే సంగమేశ్వర శిఖరం తిరిగి కనిపించడం శివయ్య భక్తులకు ఆనందం కలిగించే విషయమే అయినప్పటికీ.. భవిష్యత్తు సమస్యలకు ఇది ఓ సంకేతం కావచ్చనే భావనా వ్యక్తమవుతోంది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు శ్రీశైలం జలాల వినియోగం విషయంలో క్రమశిక్షణతో వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా 400 టీఎంసీలు నీటిని వినియోగించుకుని, రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలు తీర్చుకోగలిగే వాళ్ళం అని అన్నారు. ప్రస్తుతం ఈసిఆర్ఎఫ్ డ్యామ్ కు సంబందించి గ్యాప్--1 నిర్మాణ పనులు 49 శాతం, గ్యాప్--2 పనులు 43 శాతం పూర్తి చేశాం. రైట్ కనెక్టివిటీస్ పనులు ఈ నెలాఖరు నాటికి, లెఫ్ట్ కనెక్టివిటీస్ పనులు నవంబర్ నాటికి పూర్తి కానున్నాయి. ఈసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం పెట్టారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి,ఎడమ గట్ల అనుసంధాన పనులు జరుగుతున్నాయి. 2024 జూన్ తరువాత 10,491 ఎకరాల భూసేకరణ చేసి, నిర్వాసితులకు 2,250 కోట్ల పరిహారాన్ని అందించాం. గత 5 ఏళ్ళ పాలనలో ఒక్క ఎకరం భూమి సేకరించలేదు, నిర్వాసితులకు ఒక్కరూపాయి పరిహారం అందించలేదు. కేంద్రం ఇచ్చిన 3850 కోట్ల రియంబర్స్‌మెంట్ నిధులును సైతం ప్రాజెక్టుకు గానీ, నిర్వాసితులకు గానీ ఖర్చుచేయకుండా దారిమళ్ళించారు. కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసి నీళ్లు విడుదల చేసి దశాబ్దాల కల నెరవేర్చాం. రానున్న 3 ఏళ్లలో 35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యం పెట్టారు. వచ్చే 3 ఏళ్ళు ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను తీసుకొస్తాం అని మంత్రి వెల్లడించారు.

## పేదలకు వైద్య భరోసా.

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యవంతమైన బెడ్లు, ప్రతి బెడ్డు వద్ద అత్యాధునిక పరికరాలు, ప్రాణవాయువు అందించే పైపులు, సెంట్రల్ ఏసీ సదుపాయం. వీటిని చూస్తే ఇదేదో ఖరీదైన ప్రైవేటు ఆసుపత్రి అనుకుంటే పొరపాటే. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఇవి. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్‌లోని దృశ్యాలివి. పీఎం-ఆాదీఎ×వీ పథకంలో భాగంగా అధునాతన హంగులతో నిర్మించిన ఈ భవనాన్ని ఇటీవల కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

### నిరంతర పర్యవేక్షణతో చికిత్స

తూర్పుగోదావరి సహా పరిసర జిల్లాల్లోని పేదలకు వైద్యం పరంగా కొండంత భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అధునాతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చింది. తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి దూరప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండదు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్‌లోనే ఐసీయూ ద్వారా వైద్యం అందించే సదుపాయం కలిగింది. గుండె, ఊపిరితిత్తులు, మెదడు వంటి కీలక అవయవాలకు సంబంధించి తీవ్రసమస్యలతో వచ్చే రోగులకు నిరంతర పర్యవేక్షణతో చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతి పదిమందికి ఓ డ్యూటీ డాక్టర్: ఆస్పత్రి ప్రాంగణమంతా అడుగడుగునా అత్యాధునిక నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రోగుల బంధువులు కూర్చునేందుకు విశాలమైన కారిడార్లు, పేషెంట్ల కోసం లిఫ్టులు ఏర్పాటు చేశారు. అవసరాన్ని బట్టి ఒక్కో బెడ్ లేదా రెండు బెడ్లకు కలిపి ఒక నర్సును నియమిస్తున్నారు. ప్రతి పది మంది రోగులకు ఓ డ్యూటీ డాక్టర్ ఉంటారు.

### బెడ్ల సంఖ్యను పెంచేలా చర్యలు

గతంలో రోజుకు 250 ఓపీ ఉండగా సౌకర్యాలు కల్పించాక రోజుకు 2 వేలకు పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. గతంలో అత్యవసర, తీవ్రమైన అనారోగ్య పరిస్థితి వస్తే విజయవాడ లేదా హైదరాబాద్ తరలించాల్సి వచ్చేది. ఈ ఆసుపత్రి కారణంగా వేల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెబుతున్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిని మరింత ఆధునీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో బెడ్ల సంఖ్యను పెంచేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య సదుపాయాలను, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందినీ నియమించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

## భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఆలయంలో పూజలు నిర్వహించారు.

25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు, "ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారబోతుంది. భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. సానుకూల దృక్పథం ఉంటే ఉన్నతస్థానాలకు వెళ్లగలరు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రతి పేదవాడికి తాగునీరు అందించాలనేదే ప్రధాని లక్ష్యం. సుమారు 11 కోట్లమంది పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నారు.

కొవిడ్ సంక్షోభంలోనూ ప్రధాని మోదీ మంచి పాలన అందించారు. కొవిడ్ సమయంలో 140 కోట్ల మందిని ప్రధాని మోదీ కాపాడారు. ప్రధాని మోదీ ఉచితంగా దేశ ప్రజలకు కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. ప్రపంచంలోని 101 దేశాలకు ప్రధాని మోదీ కొవిడ్ వ్యాక్సిన్లు పంపారు. గతంలో భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకునేది, ప్రస్తుతం భారత్‌లోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతుంది. టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీనే. మహిళలే కేంద్రంగా దేశంలో అభివృద్ధి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. బేటీ బచావో బేటీ పడావో, ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతోంది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతోందో ప్రధాని చూపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ సత్తాను ప్రధాని మోదీ ప్రపంచానికి చూపించారు. దేశంలో తీవ్రవాదం లేకుండా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ చర్యల వల్ల దేశంలో తీవ్రవాదం అంతమైంది. సుదీర్ఘకాలం నలిగిన అయోధ్య సమస్యను ప్రధాని పరిష్కరించారు. అయోధ్యలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తాం."

## గణేశ్ నిమజ్జనాలు: డీజే వాహనాలను అడ్డుకోవద్దు

ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు



పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.

# కమల్ అమృత్ వాణి-259



పరివర్తనమేవైతత్ ప్రకృతేర్నిత్యలక్షణమ్।
యః కాలానుగతం వ్రజేత్ స విజయీ న సంశయః॥

తాత్పర్యం.
మార్పు ప్రకృతిలో సహజమైన నియమం.ఋతువులు మారుతాయి,కాలం మారుతుంది,అలాగే మన జీవితం కూడా మారుతూ ఉంటుంది.మార్పును చూసి భయపడటం కంటే దానికి అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలి.కొత్త పరిస్థితులు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయి.నిన్నటి పద్ధతి ఈరోజు సరిపోకపోవచ్చు; కాబట్టి నేర్చుకుంటూ, మారుతూ ముందుకు సాగేవాడే భవిష్యత్తును విజయవంతంగా స్వాగతించగలడు.

-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# నిత్యకృషీవలుడు ప్రధాని మోదీ

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ నిత్యకృషీవలుడని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా గురువారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం నాగులగట్టుపల్లెలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు, దేశ ప్రధానిగా 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్న నరేంద్ర మోదీ దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అంత్యోదయ స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి అన్నయోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, జాతీయ రహదారుల నిర్మాణం వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో



నడిపిస్తున్నారని చెప్పారు.సామాన్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపు వంటి చర్యలు చేపట్టారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి అంశాల్లో నిర్ణయాలు తీసుకున్న ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు. అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశ శక్తి



సామర్థ్యాలను ప్రపంచానికి చాటారని రామచంద్రారెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి చేసి భారత్‌ను విశ్వగురువుగా నిలిపేందుకు నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, సుబ్బయ్య, సుధాకర్, కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి, దశరథ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి నీరు విడుదల చేయాలి

**-పశుగ్రాసం సరఫరా చేయాలి.. పండ్లతోటలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలి**

**-కూటమి ప్రభుత్వానికి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి**

**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె, చక్రాయపేట మండలాల పరిధిలో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి కొంత నీటిని విడుదల చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పాపాగ్ని నదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో నదీగర్భంలోని జలమట్టం గణనీయంగా పడిపోయిందన్నారు. తాగునీరు, సాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఇన్ఫిల్ట్రేషన్ బావులు ఎండిపోవడంతో ప్రజలకు తాగునీటి సమస్యతో పాటు సాగునీటి ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు. పశువులకు సైతం నీరు అందక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడు మండలం వెలిగల్లు గ్రామ సమీపంలో పాపాగ్ని నదిపై నిర్మించిన 4.64 టీఎంసీల సామర్థ్యం కలిగిన వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు పాపాగ్ని నదిలోకి కొంత నీటిని విడుదల చేయడం ద్వారా సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో సుమారు 3 టీఎంసీల నీటి నిల్వ ఉందని తెలిపారు.కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుని పాపాగ్ని పరివాహక ప్రాంత ప్రజల తాగునీటి సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని తులసిరెడ్డి కోరారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా కడప జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడిందని తులసిరెడ్డి అన్నారు. పచ్చిమేత, ఎండు మేత అందుబాటులో లేక పశువులు ఆకలితో అలమటిస్తూ బక్కచిక్కిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే పశుగ్రాసం సరఫరా చేసే చర్యలు చేపట్టాలని కోరారు.రాయలసీమతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం కారణంగా భూగర్భ జలమట్టం పడిపోయి బోర్లు ఎండిపోతున్నాయని తులసిరెడ్డి తెలిపారు. దీంతో



మామిడి, చీనీ తదితర పండ్లతోటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి పండ్లతోటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్లిపెళ్లి శుభకార్యక్రమానికి టీడీపీ నేతలు





**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

వేంపల్లె మండలంలోని రామిరెడ్డిపల్లె గ్రామంలో జగన్నాథ్‌రెడ్డి కుమారుడు సుదర్శన్‌రెడ్డి మల్లిపెళ్లి శుభకార్యక్రమానికి టీడీపీ నేతలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి), వేంపల్లె టీడీపీ ఇన్‌చార్జి రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండీ షబ్బీర్ తదితరులు కార్యక్రమానికి విచ్చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాలస్వామిరెడ్డి, మహబూబ్ షరీఫ్, పాపిరెడ్డి, తిప్పారెడ్డి, పూల బక్షు, గంగాధర్, రవి, తక్కెల షరీఫ్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పుట్టినరోజు అభిమానుల రక్తదానం అభినందనీయం

**-రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మతేజ**





**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17**

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన యువ అభిమానులు చేపట్టిన స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం అభినందనీయమని పులివెందుల సర్వజన ఆసుపత్రి రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మతేజ పేర్కొన్నారు. గురువారం పులివెందుల సర్వజన ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువ అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని అన్నారు. ప్రత్యేక సందర్భాలను సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు ఇలాంటి రక్తదాన శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయవచ్చని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువ అభిమానులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలను వైద్య సిబ్బంది అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసి వారి సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ల్యాబ్ టెక్నీషియన్ రఫీ, స్టాఫ్ నర్సులు లత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర పాపాఘ్న నదిని కాపాడాలి

**-ఆక్రమణలపై అధికారులు సర్వే నిర్వహించి చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

వేంపల్లె మండలంలో పాపాఘ్న నది తీర ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మూలం రెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆరోపించారు. గురువారం వేంపల్లి తహసీల్దార్ శివశంకర్‌రెడ్డిని కలిసి నది పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధ్రువకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాపాఘ్న నది పరివాహక ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. వేంపల్లి నుంచి గాలివీడు, వేంపల్లి నుంచి కమలాపురం వైపు నదీ తీర ప్రాంతాల్లో సాగు చేయడం వల్ల నది క్రమంగా కుంటలా మారే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.గతంలోనూ పాపాఘ్న నదీ పరివాహక ప్రాంతాలు ఆక్రమణలకు గురయ్యాయని, భారీ వరదల సమయంలో నదీ ప్రవాహానికి తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని గుర్తుచేశారు. అయినప్పటికీ తిరిగి కొందరు నదీ పరిధిలో సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. నదీ తీర ప్రాంతాల్లో పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించడం వల్ల నీరు



కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. నదిలో ఇష్టారాజ్యంగా బోర్లు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. పంటల సాగు కోసం విద్యుత్ తీగలను నదీ ప్రాంతాల్లో లాగడం వల్ల మనుషులు, పశువులు, ఇతర జంతువులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పాపాఘ్న నది ఎంతో పవిత్రమైనదని, దాని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ధ్రువకుమార్‌రెడ్డి అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే నదీ పరివాహక ప్రాంతంపై సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించి చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తానని, అప్పటికీ చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయులురెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రినాథ్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులునాయక్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల వద్ద పోలీసుల పరిశీలన







**-ప్రశాంత నిమజ్జనానికి సీఐ నరసింహులు సూచనలు**

**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

గణేష్ విగ్రహాల నిమజ్జన బందోబస్తులో భాగంగా సీఐ నరసింహులు పట్టణంలోని పిరమిడ్‌నగర్, బలిజవీధి, శ్రీరామ్‌నగర్, ఎస్సీ కాలనీ, కాపువీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను గురువారం పరిశీలించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు.

## శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**-ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు**



**పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 17**

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# కమ్మర కృష్ణమాచారి నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగు



**పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్ 17:**

పులివెందుల పట్టణంలోని ఈడిగ బజార్‌కు చెందిన స్వర్ణకారుల కార్మికుడు కమ్మర కృష్ణమాచారి (60) మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మృతుని భార్య గోవిందమ్మ, కుమారులు గురు లోకేష్ ఆచారి, భాస్కర్ ఆచారి, కోడళ్ళు సాయి తేజేశ్వి, తేజశ్విని నేత్రదానానికి అంగీకరించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు 9966509364 నంబర్‌కు సమాచారం అందించారు. వెంటనే రాజు సమన్వయంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ మృతుని నివాసానికి చేరుకుని పార్థివ దేహం నుండి రెండు కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రాలయానికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మరణానంతరం కూడా నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులకు తమ



అభిప్రాయాన్ని ముందుగానే తెలియజేయాలని సూచించారు. నేత్రదానం సమాజానికి అత్యంత గొప్ప దానమని పేర్కొన్నారు. నేత్రదానం చేసిన కృష్ణమాచారి కుటుంబ సభ్యులను స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం, స్వర్ణకారుల సంఘం మరియు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి

-యువత ఆలోచనలు సమాజ మార్పుకు పునాది కావాలి
-యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక
-సమర్థ నాయకత్వం - ప్రకాశవంతమైన భవిష్యత్తు' సదస్సు
-హాజరైన ఎమ్మెల్సీ భూమిరెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు- పులివెందుల సెప్టెంబర్ 17:

యువత నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, సమర్థ నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నప్పుడే దేశానికి ప్రకాశవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.జమ్మలమడుగు పట్టణంలోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో గురువారం 'యువతకు భరోసా -- సమర్థ నాయకత్వం -- ప్రకాశవంతమైన భవిష్యత్తు' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెడిపిరాళ్ల భూపేష్ రెడ్డితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.?ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ పటిమ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే



సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని,యువత ఆలోచనలు సమాజ మార్పునకు పునాది కావాలని పిలుపునిచ్చారు. చదువు పూర్తయిన తర్వాత కేవలం ఉద్యోగార్థులుగానే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పరంగా యువత విద్యాభివృద్ధికి,ఉపాధి అవకాశాలకు పూర్తి స్థాయిలో భరోసా ఉంటుందని భరోసా కల్పించారు.?టీడీపీ జిల్లా అధ్యక్షులు చెడిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ప్రేరణాత్మక సదస్సులు దోహదపడతాయని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం



చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.?కళాశాల యాజమాన్యం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని,భూపేష్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం (లెక్చరర్స్,ప్రొఫెసర్స్),స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతిని, జీవకోటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదే

-ప్రముఖ విద్యావేత్త క్రిష్ణారెడ్డి
-క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం
-ఓజోన్ పొర భద్రత మనందరి బాధ్యత
-వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత

పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్ 17:

ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "ఎల్ నినో ప్రభావం, ప్రకృతి వైపరీత్యాలు మరియు ఓజోన్ పరిరక్షణ" అంశాలపై క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినులకు గురువారం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినులచే ఓజోన్ పరిరక్షణ, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, క్విజ్ మాస్టర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేసే ప్రతి చర్య భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మానవ తప్పిదాల వల్లే వాతావరణ మార్పులు, వరదలు, కరువులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి అనేక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఓజోన్ పొర భూమికి సహజ కవచంగా పనిచేస్తూ సూర్యుని నుంచి వచ్చే హానికర అతినీలలోహిత కిరణాల నుంచి జీవరాశులను రక్షిస్తోందని వివరించారు. ప్రకృతి సంపదను పరిరక్షించడం ద్వారా మాత్రమే మానవాళి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలను తగ్గించి, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, కాలుష్య నివారణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా మారి సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఓజోన్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో ఎల్ నినో ప్రభావం, వాతావరణ మార్పులు, ఓజోన్ పొర ప్రాముఖ్యత, వరదలు, భూకంపాలు వంటి అంశాలపై విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా విద్యార్థినులు ర్యాలీ నిర్వహించి, "ఓజోన్ రక్షణే భూమి రక్షణ", "పర్యావరణ పరిరక్షణే



మానవాళి భద్రత", "ప్రకృతిని కాపాడుదాం -- భవిష్యత్తును రక్షిద్దాం" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి, విజయలక్ష్మి, వినోద తదితరులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. కార్యక్రమ నిర్వహణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు కీలక పాత్ర పోషించారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దాం







-దండుపాళ్యం ముఠా అక్రమాలను ప్రతిఘటించి తీరుతాం
-కార్యకర్తల శ్రమను గుర్తించుకుంటాం, గుర్తింపునిస్తాం
-వైయస్ మనోహర్ రెడ్డి నేతృత్వంలో పులివెందుల మున్సిపల్ ఎన్నికలు
- వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 17:

రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా శ్రేణులు విజయమే లక్ష్యంగా పనిచేయాలని, రానున్న ఎన్నికలలో దండుపాళ్యం అక్రమాలను ప్రతిఘటించి తీరుతామని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో పులివెందులలో వైయస్ మనోహర్ రెడ్డి నేతృత్వంలో ముందుకెళ్తామని, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించుకొని గుర్తింపునిస్తామని గురువారం నిర్వహించినటువంటి వైకాపా నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం కార్యకర్తలకు అధికారిక పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేయడంతో పాటు,కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై రూపొందించిన 'వెన్నుపోటు పార్టీ వెన్నుపోటు పాలన' మేనిఫెస్టోను ఆవిష్కరించారు.రాబోయే పులివెందుల మున్సిపల్ ఎన్నికల అభ్యర్థిత్వంపై ఎంపీ అవినాష్ రెడ్డి స్పష్టతనిచ్చారు.పులివెందుల మున్సిపాలిటీని ఓసీ జనరల్‌కు కేటాయిస్తే వైఎస్ మనోహర్ రెడ్డి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉంటారని వెల్లడించారు.ఈ నిర్ణయాన్ని పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ఖరారు చేశారని తెలిపారు. ఒకవేళ రిజర్వేషన్ మారినప్పటికీ మనోహర్ రెడ్డి నేతృత్వంలో సమర్థుడైన బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతామని ప్రకటించారు. పులివెందులలో టీడీపీ వైఖరిపై అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.?నియోజకవర్గంలో చోటామోటా నాయకులకు సైతం ఏకంగా 25 మంది గన్‌మెన్లను కేటాయించారని ఆరోపించారు. పోలీసులను,దండుపాళ్యం ముఠాలను అడ్డుపెట్టుకుని స్థానిక ఎన్నికల్లో గెలవాలని టీడీపీ కుట్రలు పన్నుతోందని విమర్శించారు.?వైసీపీ కార్యకర్తలపై ఒక్క దెబ్బ పడినా తిరిగి నాలుగు దెబ్బలు పడతాయని,బెదిరింపులకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని గట్టిగా హెచ్చరించారు. పులివెందులలో ఎన్నికలు నిష్పక్షపాతంగా,ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎన్నికల సజావు నిర్వహణకు టీడీపీ నాయకులు కూడా సహకరించాలని,ఎన్నికలు న్యాయంగా జరిగితేనే ఎవరి సత్తా ఏమిటో ప్రజాతీర్పు ద్వారా స్పష్టమవుతుందని స్పష్టం చేశారు.కష్టకాలంలో పార్టీ జెండా మోస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో ముచ్చటించిన టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర







-భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా

తిరుపతి కదిలించే వార్త 17 సెప్టెంబర్

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం ఉదయం జరిగిన సింహ వాహనసేవను వీక్షించేందుకు వచ్చిన భక్తులతో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ముచ్చటించారు వాహనసేవను వీక్షిస్తున్న భక్తుల గ్యాలరీలోకి వెళ్లిన ఈవో, భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలు, ఏర్పాట్లపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు, హైదరాబాద్, నెల్లూరు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఈవో ఆత్మీయంగా మాట్లాడారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, దర్శన ఏర్పాట్లు, వాహనసేవ వీక్షణకు చేసిన ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. టీటీడీ అందిస్తున్న వివిధ సేవలు, సౌకర్యాలను ఎప్పటికప్పుడు భక్తులకు చేరవేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా స్పందించాలని సేవకులకు సూచించారు. భక్తి, సేవ, ఆతిథ్యంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడమే టీటీడీ లక్ష్యమని ఈవో తెలిపారు.

# కడపకు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ఎందుకు రాలేదు?

-కడప అభివృద్ధిపై అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ సమాధానం చెప్పాలి:
విజయ జ్యోతి

కడప, సెప్టెంబర్ 17: కదిలించే వార్త

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ రెండో దశ కింద రాష్ట్రంలోని పలు నగరాలకు ప్రాజెక్టులు ప్రతిపాదించినప్పటికీ కడప మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక్క ప్రాజెక్టు కూడా ప్రతిపాదించకపోవడంపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 14 ప్రాజెక్టులకు రూ.5,912 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపేందుకు చర్యలు చేపట్టిందని, అయితే కడపకు చోటు దక్కలేదని ఆమె పేర్కొన్నారు. నగరంలో డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వరద నివారణ, పారిశుద్ధ్యం, పట్టణ రవాణా వంటి అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. కడపకు సంబంధించి అధికారులు



ఎలాంటి ప్రాజెక్టులు సిద్ధం చేశారు, ఎన్ని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపారో వెల్లడించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు. అలాగే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నిధులు తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. భవిష్యత్ దశల్లో కడపకు ప్రాధాన్యత లభించేలా సమగ్ర, బ్యాంకబుల్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని ఆమె సూచించారు.

## భవిష్యత్ తరాలకు పుంగనూరు జాతి ని అందించడానికి కృషి

-డాక్టర్ ఆర్ ఎస్ ఎస్

(పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17



ఆంధ్రప్రదేశ్ లో అత్యంత విశిష్టత కలిగిన పుంగనూరు జాతి ఆవులను భవిష్య తరాలకు అందించడానికి కృషి చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ దేశీ గోశాలకు పుంగనూరు ఎద్దును తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. రైతాంగానికి తనవంతు కృషిగా మేలు జాతి పుంగనూరు ఎద్దులను , గోవులను అందించడానికి తమ దేశీ ఘోషాల కృషి చేస్తుందని వెల్లడించారు. దేశీ గోశాల కు చేరిన పుంగనూరు జాతి ఎద్దు ముఖ్యమైన లక్షణాలను స్వతంత్ర శాస్త్ర వేత్త, డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ రామిశెట్టి శివశంకర్ వివరిస్తూ ప్రస్తుతం తమ గోశాలకు తీసుకువచ్చిన పుంగనూరు ఎద్దు దీని శరీర పరిమాణం చాలా పొట్టిగా , దృఢమైన శరీర నిర్మాణంతో ఉండి, సగటు ఎత్తు సుమారు 3 అడుగులు ఉండి బరువు సుమారు 300 కిలోల వరకు ఉంటుంది అని పేర్కొన్నారు. ముఖం విశాలంగా, చిన్న చెవులతో మరియు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. దీని తోక భూమి ని తాకుతూ నల్లటి కండ్లు కలిగి చాలా పెద్ద మూపురం కలిగి తెలుపు రంగులో వున్నది. ఇవి తక్కువ మేతతో సులభంగా జీవిస్తాయన్నారు .రోగనిరోధక శక్తిని కలిగి ఉంటాయి.కఠినమైన వాతావరణాన్ని, ఎండను తట్టుకునే శక్తి వీటికి ఉంటుంది. ప్రధానంగా రాయలసీమ ప్రాంతానికి ఈ జాతి పశువులు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయన వెల్లడించారు.బహిరంగ మార్కెట్ లో దీని ధర దాదాపు 2 నుంచి 3 లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. ప్రస్తుతం తమ దేశీ గోశాల లో నాలుగు పుంగనూరు ఆవులు, ఒక ఎద్దు ఉండటం వల్ల భవిష్యత్తు లో వీటి నుంచి మంచి మేలైన పుంగనూరు ఆవులను, ఎద్దులను పొందవచ్చును అని పేర్కొన్నారు. రైతాంగానికి అండగా నిలిచేందుకు తమ వంతు కృషిగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ దేశీయ గోశాల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి

-క్షతగాత్రులను పరామర్శించిన మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని గుంతబజార్ సమీపంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన యువకులను వెంటనే స్థానిక గంగిరెడ్డి సార్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, మైనారిటీ నాయకులు నూరుల్లా, కనక తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనసేవలో కళా వైభవం







తిరుమల కదిలించే వార్త 17 సెప్టెంబర్

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం వైభవంగా జరిగిన సింహ వాహనసేవలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ సంప్రదాయ, జానపద కళారూపాలను ప్రదర్శించి భక్తులను విశేషంగా అలరించారు. స్వామివారి వాహనసేవకు కళాకారుల ప్రదర్శనలు భక్తిభావాన్ని, సాంస్కృతిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేశాయి. శాస్త్రీయ, జానపద కళల సమ్మేళనం శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల కళాకారులు దశావతారాలు, భరతనాట్యం, కథక్, కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో చౌలియా, మేవశిరాస్, జానపద నృత్యం, గోందల్ నృత్యం వంటి వైవిధ్యభరిత సంప్రదాయ కళారూపాలు కనువిందు చేశాయి. దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో తాళములతో జానపద నృత్యం, డ్రమ్స్, నవదుర్గలు, శ్రీరామ చరితం, కోలాటం తదితర కళారూపాలను కళాకారులు ప్రదర్శించారు. భక్తి.. కళ.. భారతీయ సంస్కృతి.. శ్రీవారి సింహ వాహనసేవలో 19 కళాబృందాలకు చెందిన 494 మంది కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన కళా ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ కళారూపాలు తిరుమలలో భక్తి, కళ, భారతీయ సంస్కృతుల సమ్మేళనాన్ని ఆవిష్కరించాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల సాంప్రదాయ, జానపద కళారూపాలకు వేదిక కల్పిస్తూ టీటీడీ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు భారతీయ కళా వైవిధ్యాన్ని పరిచయం చేస్తున్నాయి.

## పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు. కమిషనర్ జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్
కదిలించే వార్త 17
సెప్టెంబర్



తిరుపతి నగరంలో పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలోని రాజన్న పార్కు, పద్మావతి పార్కు, శ్రీనివాసం, విష్ణు నివాసం, బస్టాండ్, రైల్వే స్టేషన్, వినాయక సాగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణను కమిషనర్ పరిశీలించారు. పద్మావతి పార్కు ఉదయం తెరవకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్న కమిషనర్, శ్రీనివాసం, విష్ణు నివాసం పరిసరాల్లో పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వినాయక సాగర్ ప్రాంతం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం తరువాత వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

## గరుడ వాహనంపై దశనిమిచ్చిన శ్రీ రంగనాథ స్వామి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17



పులివెందులోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి వారు నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా గురువారం గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతశీ గా కొలువు తీరారు. ఈ సందర్భంగా స్వామిని భక్తులు పెద్ద సంఖ్యల హాజరై దర్శించుకున్నారు. యధావిధిగా ఈరోజు ఉదయం కూడా శ్రీ రంగనాథ స్వామి వారికి ఉదయం వేళ ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉబయ దారుల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు కృష్ణరాజు శర్మ, ఫణి శర్మ పలువురు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు వెంటనే హౌసింగ్ మంజూరు చేయాలి.

-వ్యవస్థాపక అధ్యక్షులు వి ఆర్ శంకర్, నగర అధ్యక్షులు వినయ్ కుమార్




కడప సెప్టెంబర్ 17 కదిలించే వార్త

గత 12 సంవత్సరాలుగా గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలకు వెంటనే హౌసింగ్ మంజూరు చేయాలని కడప జిల్లా దళిత అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విఆర్ శంకర్, కడప నగర అధ్యక్షులు బి.వినయ్ కుమార్ లు కోరారు. కడప నగరం వారి సంఘం కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సొంత ఇంటి స్థలాలు ఉన్నప్పటికీ పలువురు పేదలకు గృహాలు మంజూరు కాలేదన్నారు. పాత రేకుల ఇళ్లు, మట్టి మిద్దెల్లో భయంతో జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ స్పందించి అర్హులైన పేదలకు త్వరితగతిన హౌసింగ్ మంజూరు చేసి, నిర్మాణ బిల్లులు కూడా వెంటనే విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కడపలో ఘనంగా మోదీ జన్మదిన దీపోత్సవం

-బీజేపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు



కడప సెప్టెంబర్ 17 కదిలించే వార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన 25 ఏళ్ల ప్రజా సేవను స్మరించుకుంటూ కడప నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కడప నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో చాగలమర్రి ఓబులేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 7 గంటలకు దీపాలు వెలిగించి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రజలు సైతం తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి మోదీకి శుభాకాంక్షలు తెలియజేయాలని నాయకులు కోరారు. అనంతరం పార్టీ కార్యాలయంలో భారీ కేకులు కట్ చేసి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప అసెంబ్లీ పరిధిలోని బీజేపీ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొని దీపాలు వెలిగించారు. మోదీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రవీంద్రనగర్‌లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

-ఎమ్మెల్యే మాధవి రెడ్డి హామీని నెరవేర్చాలి: బండి జకరయ్య




కడప, సెప్టెంబర్ 17 కదిలించే వార్త

రవీంద్రనగర్ లా కాలేజ్ సమీపంలోని బుగ్గవంకపై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. 43వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బండి జకరయ్య మాట్లాడుతూ, 2024 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు పనుల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రవీంద్రనగర్‌తో పాటు 42, 43వ డివిజన్ల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రస్తుతం రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో అంబులెన్స్‌లు, ఆటోలు, స్కూల్ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దినకర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, కమల్ భాష, అబ్దుల్ రౌఫ్, సుధాకర్, జహూర్ అహ్మద్, హమీద్, జిలాన్ భాష, రఫిక్ ఖాన్, షబానా, శ్యామలమ్మ, సంతోషమ్మ, రాయుడు, రెడ్డి బాబు, ఖాజా పీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఎల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

-వీఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 17



వీఆర్‌ఎల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వీఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ హెచ్చరించారు. ఏపీ వీఆర్‌ఎల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మండలంలోని వీఆర్‌ఎలతో కలిసి సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం వలే అర్హులైన వీఆర్ లకు వీఆర్వో, అటెండర్, వాచ్మెన్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. నామినీ వీఆర్‌ఎలను రెగ్యులరైజేషన్ చేయాలని, వీఆర్‌ఎ పదోన్నతుల కోటాను 30 నుంచి 70శాతానికి పెంచాలన్నారు. అలాగే వీఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. వీఆర్‌ఎలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రధానమంత్రి విశ్వ విజేత, బిజెపి నాయకులు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 17 సెప్టెంబర్

తిరుపతిలో తాతయ్య గుంట వీధిలో భారతదేశ ప్రధానిగా హ్యాట్రిక్ సాధించి, కోట్లాదిమంది భారతీయుల మదిలో సుస్థిరమైనటువంటి స్థానాన్ని చెరగని ముద్రను ఏర్పరచుకున్న శ్రీ నరేంద్ర మోడీ 76వ పుట్టినరోజు సందర్భంగా తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బిజెపి నేత గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పేరున అర్చనలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చి, టెంకాయలు కొట్టి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నేతలు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నేత చంద్రారెడ్డి, పొనగంటి భాస్కర్,అశోక్, అనిల్ రెడ్డి లు మాట్లాడుతూ... ఓ సామాన్యమైన వ్యక్తి నుంచి భారత దేశ ప్రధానిగా మూడవసారి హ్యాట్రిక్ కొట్టి "బిజెపి జెండా భారతీయులకు అండ" అన్న నినాదంతో ప్రపంచ దేశాల చిత్రపటంలో భారతదేశ స్థానాన్ని అగ్రస్థానంలో నిలిపిన మహోన్నతమైనటువంటి వ్యక్తి నరేంద్ర మోడీ కొనియాడారు. భారతదేశ ప్రధానిగా ఎన్నో విప్లవాత్మకమైనటువంటి సంస్కరణలను చట్టాలను తీసుకువచ్చి "భారతీయులకు అండ బిజెపి జెండా" నినాదంతో ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పెన్షన్లు గృహ నిర్మాణాలు యూ బ్యాంకు రుణాలు నేషనల్ హైవే రోడ్లు విమానయాన రంగంలో అభివృద్ధి వందే భారత్ రైలు లాంటి నూతన శకానికి నరేంద్ర మోడీ సర్కారు శ్రీకారం చుట్టారు భారతదేశానికి బలమైన నాయకత్వం ప్రేరణ శ్రీ నరేంద్రమోడీ కొనియాడారు కార్యక్రమంలో తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పొన్నగంటి భాస్కర్, గుండాల గోపీనాథ్, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, సెంట్రల్ మండల అధ్యక్షుడు దీపక్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, దక్షిణ మండల అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, ఈస్ట్ మండల అధ్యక్షుడు ఆదం అనిల్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మస్తాన్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశోక్, మల్లార రవి ప్రసాద్, బిజెపి మహిళా మోర్చా నాయకులు విగ్రహాల కళ్యాణి, దీప్తి ప్రియదర్శని, బిజెపి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,



తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, నరసింహ యాదవ్, నరేష్ చౌదరి, రామ్ కుమార్, తులసి రామ్ నాయుడు, కే ఎన్ రాజా, బ్రహ్మానందం, విజయ్ కుమార్, చంగల్ రాయులు, టిడిపి చిత్రపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## నాడు చెప్పిన మలుపు.. నేడు చూపిస్తున్న గెలుపు!

-రూ. 2.60 కోట్లతో బి.మఠం మండలంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విస్తృత పర్యటన

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 17

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతామని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆకాంక్షించారు. గురువారం బ్రహ్మంగారిమఠం మండలంలో రూ. 2.60 కోట్ల వ్యయంతో పూర్తయిన పలు అభివృద్ధి పనులను ఆయన ఘనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

-9 గ్రామాల్లో వైకుంఠ ధామాల ప్రారంభం

ఉపాధి హామీ పథకం నిధులు రూ. 1.80 కోట్లతో మండలంలోని 9 గ్రామాల్లో రేకలకుంట ఎస్సీ కాలనీ, డి.అగ్రహారం, పెద్దిరాజుపల్లె, చౌదరివారిపల్లె, కొత్తపల్లె, ముడుమాల, బి.మఠం టౌన్, సోమిరెడ్డిపల్లె) నిర్మించిన స్మశాన వాటికలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఒక్కో వైకుంఠ ధామానికి రూ.20 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు.

-తాగునీరు, మౌలిక వసతులకు ప్రాధాన్యత

డీఎంఎఫ్ నిధులు రూ. 13 లక్షలతో వాంపల్లి చెరువు, రాజుపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండు ఆరో ప్లాంట్లను ప్రారంభించి



స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. అనంతరం రాజుపేటలో రూ. 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, రూ. 10 లక్షలతో నిర్మించిన పాఠశాల కాంపౌండ్ వాల్‌ను, రూ. 2.30 లక్షలతో మినీ గోకులాన్ని ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇళ్లు, పింఛన్లు, విద్యుత్ సమస్యలపై వినతులు సమర్పించిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్రహ్మంగారిమఠం టిడిపి



మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సోమిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి, టిడిపి నాయకులు పూజా శివా యాదవ్, మేకల సుధాకర్, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, వేల్పుల భాస్కర్ యాదవ్, నాగయ్య, లగసాని గంగరాజు, పుటాల శివ యాదవ్, రామాంజనేయులు, పెరుగు నాగేంద్ర, పొదపాటి భీమా నాయుడు, మధు, విజయ్ చంద్ర, పాణ్యం రామాంజనేయులు, బుజ్జయ్య, బ్రహ్మం స్వామి, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు మరియు పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకం నుంచి బ్యాంకు వరకు ద్రవ్యము-పరపతి పై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవము

కదిలించే వార్త :- రణస్థలం సెప్టెంబర్ - 17,

రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న పదో తరగతి చదువుచున్న విద్యార్థులకు "ద్రవ్యం మరియు పరపతి" అనే పాఠ్యాంశంపై ఆచరణాత్మక అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి రమణయ్య గారి అనుమతితో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కరిమి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు రణస్థలంలోని స్థానిక యూనియన్ బ్యాంకు ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీ హర్ష వర్ధన్ మరియు సిబ్బంది విద్యార్థులకు బ్యాంకు పనితీరు, రుణాల విధానం తదితర అంశాలను వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రుణాలు, బంగారు ఆభరణాలు తాకట్ పై రుణాలు, ముద్రా రుణాలు, వడ్డీ రేట్లు, పూచీకత్తు, రుణాల మంజూరు విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకు ఖాతా ఎలా ప్రారంభించాలి, చెక్‌ను ఎలా ఉపయోగించాలి, పాస్‌బుక్‌ను ఎలా అప్‌డేట్ చేయాలి, డిపాజిట్, విత్‌డ్రా ఫారాలను ఎలా పూరించాలి, వంటి ప్రాథమిక బ్యాంకింగ్



విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. పాఠ్యపుస్తకంలో నేర్చుకున్న "ద్రవ్యము – పరపతి " వంటి అంశాల గూర్చి బ్యాంకులో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులు ఆర్థిక లావాదేవీలు, బ్యాంకింగ్ సేవలు, రుణాలపై ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందారు. "చదివిన పాఠాన్ని జీవితంతో అనుసంధానం చేస్తేనే సంపూర్ణ విద్య" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ క్షేత్ర



పర్యటన విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడిందని, ఆర్థిక క్రమశిక్షణ తదితర అంశాల విషయమై ఆర్థిక నిపుణులు తో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు కరిమి రాజేశ్వరరావు తెలిపారు. విద్యార్థులు బ్యాంకు సందర్శన పట్ల ఆనందం వ్యక్తంచేశారు.

## సి హెచ్ సి లో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం

-వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు పొంది చికిత్సలు చేయించుకోవాలి

-ఆసుపత్రి సూపర్డెంట్ శిరీష

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 17

ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు పొంది చికిత్సలు చేయించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శిరీష అన్నారు. ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సీహెచ్సీలో అవగాహన కార్యక్రమం మరియు సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడం మరియు వైద్య సేవల్లో భద్రతా ప్రమాణాలు పాటించడం వంటి అంశాలపై వైద్యులు, సిబ్బంది, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అసాంక్రమిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు తదితర వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు



మరియు నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని, ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించడం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ గారి జన్మదిన వేడుకలు






-వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ఈఆర్

కదిలించే వార్త:- రణస్థలం సెప్టెంబర్ - 17,

భారత దేశ ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం పురస్కరించుకొని సేవ సంకల్ప అభియాన్ పేరిట ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) కమ్మసిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి గుడి వద్ద భారత్ ఆయుష్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయుర్వేద మెడికల్ క్యాంపు లో పాల్గొన్నారు. బంటుపల్లి పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గౌరవ ప్రధానమంత్రి గారికి విద్యార్థిని విద్యార్థులతో కలిసి పోస్ట్ కార్డుల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం లో పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వ కర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మిక సోదరులతో కలిసి నివాళులు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్చార్జి లంక శ్యామల రావు గారి ఆధ్వర్యంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గారితో కలిసి రణస్థలం ఏరియా హాస్పిటల్ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో) రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమాలలో బిజెపి బి ఎల్ ఏ - 1 నడుకుదిటి తేజబాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిర్లంగి ఉమా మహేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, నాయకులు మండపాక కనకారావు, వడ్డిపల్లి శ్రీనివాసరావు, దన్నాన వంశీ, మండల



రాముమాయుడు, నడుపూరు శ్రీను,ఆకుల రవికుమార్, వెలిచేటి రామకృష్ణ, మన్నె లక్ష్మీప్రసాద్, టోంపల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు డ్రోన్ టెక్నాలజీపై ఉచిత శిక్షణ కార్యక్రమం

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17**

పులివెందుల లోని స్థానిక జె.ఎన్.టి.యు.ఏ. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పులివెందుల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యంత్ర »»YANTRA--2K26µµ జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం ఞ వర్క్‌షాప్ను సెప్టెంబర్ 25, 26, 27 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల్లో డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై రైతులకు ప్రత్యేక ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో పురుగుమందుల పిచికారీకి డ్రోన్లను ఎలా ఉపయోగించాలి, డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ పనులను సులభతరం చేసుకునే విధానాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

**-డ్రోన్ టెక్నాలజీపై ఆసక్తి ఉన్న రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.**

నమోదు వివరాలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనదలచిన రైతులు సెప్టెంబర్ 22వ తేదీలోపు తమ పేర్లను క్రింది ఫోన్ నంబర్లకు కాల్ చేసి నమోదు చేసుకోవాలి. 81255 05869 -- పవన్ 63026 36864 -- చంద్రశేఖర్ గమనిక ఈ శిక్షణ




కార్యక్రమానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదు. కార్యక్రమంలో పాల్గొనే రైతులందరికీ ఉచిత భోజన సదుపాయం కల్పించబడుతుంది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డి. విష్ణు వర్ధన్ మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ వి. వేణుగోపాల్ రెడ్డి యంత్ర YANTRA--2k26 పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో వెల్లడించారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుభంకర అమ్మవార్ల ఓ డి బియ్యం కార్యక్రమం 27 వారం రేపు జరగబోయే కార్యక్రమానికి శ్రీ వినాయకునికి సిద్ధి బుద్ధి అమ్మవారి లకు పట్టు వస్త్రాలను అందించడం జరిగింది.





**అనంతపురం కదిలించే వార్త సెప్టెంబర్ 17**

# ఘనంగా గణనాధుని నిమజ్జనం

**-76 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్న మంజునాథ బ్రదర్స్**

**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 17**

సింహాద్రిపురంలో గణనాధుని నిమజ్జోత్సవాలు ఘనంగా జరిగాయి. కమిటీ నిర్వహించిన లడ్డు వేలం పాటలో మంజునాథ బ్రదర్స్ దక్కించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మూడు రోజులపాటు విశేష పూజలు అందుకున్న ఘన నాధుడు గురువారం సాయంత్రం జెండా లైన్స్ వినాయక కమిటీ 15వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేసారు. నిమజ్జన కార్యక్రమం లో భాగంగా స్వామి లడ్డును సాయినాథ్ రెడ్డి, మంజునాథరెడ్డి బ్రదర్స్ రూ 76 వేలకు



దక్కించుకున్నారు. ఈసందర్భంగా నంద్యాల దానంజనేయ బృందం వారు నిర్వహించిన భక్తిరస నృత్యం, హైదరాబాద్ మహిళా బృందం దాండియా ప్రదర్శనలు భక్తజనులను ఎంతగానో అలరించగా, అశేష



భక్త జనం మధ్య వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు రాత్రి 11 గంటల వరకు కొనసాగాయి.

## నందిపల్లి చెరువులో 44 గణేష్ విగ్రహాల నిమజ్జనం



**వేంపల్లె సెప్టెంబరు 17 (కదిలించే వార్త):**

వేంపల్లె మండలంలోని నందిపల్లి నీటి ట్యాంకు వద్ద గురువారం గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 44 గణేష్ విగ్రహాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టి, విగ్రహాల రాకపోకలను పర్యవేక్షించారు. భక్తులు, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ప్రజాసేవలో 25 ఏళ్లు.- ఘనంగా 76వ మోదీ జన్మదినోత్సవం

**-పూలంగళ్ల సర్కిల్‌లో వెలిగిన 'ఆశీర్వాద దీపం'**

**-ప్రధాని ఆయురారోగ్యాలకై ప్రత్యేక ప్రార్థనలు**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేసుకుని 76వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పులివెందుల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులు 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వందలాది దీపాలు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన విశ్వనేత నరేంద్ర మోదీకి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. సుపరిపాలన, 'సేవాభావం, 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా మోదీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



లో ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగాల శశిభూషణ్ రెడ్డి, కడప జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ దాసరి భాను ప్రకాష్, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు, రాజశేఖర్, లక్ష్మయ్య, తిరుపాల్ రెడ్డి, విజయలక్ష్మి, రక్షిత్ చౌదరి, అనిల్ కుమార్, యుగంధర్, తరుణ్



మరియు ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష రూపాయలకు సుభాకర్ రెడ్డి కాలనీ వినాయకుని లడ్డు వేలం.

**-చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ వినాయకుని లడ్డు ప్రసాదాన్ని లక్షరూపాయలకు కైవసం చేసుకున్న పెద్దమల్లు మోహన్ రెడ్డి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17**



పులివెందుల పట్టణం బైపాస్ రోడ్డు లోని చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని గణేష్ మండపంలో జరిగిన లడ్డు వేలంపాటలో రికార్డు స్థాయిలో లక్ష రూపాయలకు పెద్దకుడాలకు చెందిన (కాలనీ నివాసి) పెద్దమల్లు మోహన్ రెడ్డి వేలంపాటలో కైవసం చేసుకోవడం విశేషం. గత ఏడాది కూడా జరిగిన వేలంపాటలో మోహన్ రెడ్డి 70 వేల రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని చేజిక్కించుకోగా, ఈఏడాది పోటాపోటీగా జరిగిన వేలంపాటలో ఆయన మళ్లీ లక్ష రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని పొందడం పట్ల చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలం అనంతరం కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి కుటుంబసభ్యులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికనందించి, మేళతాళాలతో సాంప్రదాయ బద్ధంగా ఆయన ఇంటి వద్దకు లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా తీసుకొనివచ్చి పూజామందిరంలో చేర్చడం జరిగింది. ఈసందర్భంగా లడ్డుప్రసాద విజేత పెద్దమల్లు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత ప్రాశస్త్యమైన, మహిమాన్వితమైన గణేశుని లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం పట్ల తన కుటుంబానికి పాడిపంటలు, ఆయురారోగ్యాలు వృద్ధిచెంది, తమ పిల్లల విద్యా, ఉద్యోగ అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని, గణనాధుని ఆశీస్సులతో మంచివర్షాలు కురిసి మన ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఛైర్మన్ అహల్య ఎరికల రెడ్డి, డాక్టర్ వెంకటేష్ నాయక్, పురోహితులు శంకరయోగి సునీల్ స్వామి, ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో మోదీ జన్మదినం







**-ఇరిపాక ఏలేరు నది తీరాన శివ కేశవుల క్షేత్రంలో దీపోత్సవం**

**-శివ కేశవులకు ప్రత్యేక పూజలు**

**-పాల్గొన్న జ్యోతుల నవీన్, తుమ్మలపల్లి రమేష్**

**జగ్గంపేట, సెప్టెంబర్ 17 (కదిలించే వార్త):**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలో భారీ వేడుకలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, బీజేపీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జగ్గంపేట మండలం ఇరిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన ఉన్న శివ కేశవుల క్షేత్రం వద్ద వెయ్యి దీపాలతో మహా దీపోత్సవం నిర్వహించి శివ కేశవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001 నుండి ఇప్పటివరకు 25 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఏకధాటిగా కొనసాగుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం, భారతదేశ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని కోరుకున్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఉలిమెల్ల గ్రామంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**-కాలనీ వాసుల సమస్యపై వెంటనే స్పందించిన వైఎస్సీపీ నాయకులు**



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 17**

ఉలిమెల్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి బోర్ పంపు కాలిపోవడంతో గ్రామస్తులు తీవ్ర నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల ఇబ్బందులను తెలుసుకున్న ఎంపీ వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎంపీ ఆదేశాల మేరకు వైఎస్ మనోహర్ రెడ్డి హుటాహుటిన ఉలిమెల్ల గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం త్రాగునీటి బోర్ పంపు సమస్యను పరిష్కరించి, కాలనీ వాసులకు త్రాగునీటి సౌకర్యాన్ని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, వైఎస్సీపీ నాయకులు గోపాల్ రెడ్డి, రఘునాథ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన

**-మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం**

**-పాల్గొన్న ప్రిన్సిపాల్ శారద, మున్సిపల్ అధికారులు**

**ఏలేశ్వరం, సెప్టెంబర్ 17 (కదిలించే వార్త):**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో మున్సిపల్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు సూచించారు. తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేర్వేరుగా విభజించి నిర్దేశించిన చెత్త బుట్టల్లో వేయాలని అవగాహన కల్పించారు. పాత దుస్తులను బయట పడేయకుండా తిరిగి వినియోగించుకోవడం లేదా అవసరమైన వారికి అందించడం ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చని తెలిపారు. తగ్గించడం, పునర్వినియోగం, పునరుద్ధరణ అనే సూత్రాలను పాటించాలని సూచించారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ శారద కోరారు. అనంతరం విద్యార్థులు పరిశుభ్రమైన, పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సానిటరీ ఇన్స్పెక్టర్




జి.వి.ఆర్. శంకర్, మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**చిత్తూరు కదిలించే వార్త సెప్టెంబర్ 17**

ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా వెదురుకుప్పం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేస్తున్న వెదురుకుప్పం టిడిపి నేత మోహన్ మురళి కార్యక్రమంలో బిల్లర్ మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి మాజీ బిజెపి మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి బిజెపి మహిళా నాయకురాలు గిరిజ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

**సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 17**

సింహాద్రిపురంలోని తన నివాసంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ,ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కసనూరులో శంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకలు నిర్వహించారు. మన దేశాన్ని అభివృద్ధిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపే శక్తియుక్తులన్న ప్రధాని నరేంద్రమోదీ కి దేవుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) వెలిగించారు. అందరి ఆశీస్సులతో ప్రధాని మోదీ వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వినాయకునికి సిద్ధి బుద్ధి అమ్మవారి లకు పట్టు వస్త్రాలను సమర్పించారు




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుభంకరి అమ్మవార్ల ఓ డి బియ్యం కార్యక్రమం 27 వారం రేపు జరగబోయే కార్యక్రమానికి శ్రీ వినాయకునికి సిద్ధి బుద్ధి అమ్మవారి లకు పట్టు వస్త్రాలను అందించడం జరిగింది.



## ప్రధాని నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ సూచన మేరకు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తన నివాసంలో దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్ర మోదీ జీవన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వద్నగర్‌లో జన్మించిన నరేంద్ర మోదీ చిన్ననాటి నుంచే కష్టపడి పనిచేయడం, ప్రజా సేవ పట్ల నిబద్ధతను అలవర్చుకున్నారని తెలిపారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ముఖ్యమైన ఘట్టమని పూల నాగరాజు పేర్కొన్నారు. 2024 జూన్ 9న ఆయన మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, మౌలిక వసతుల బలోపేతం, సాంకేతికత వినియోగం, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశ ప్రగతిలో కీలకంగా నిలుస్తున్నాయని పూల నాగరాజు అన్నారు. అలాగే ప్రపంచ వేదికపై భారతదేశానికి మరింత గుర్తింపు తీసుకురావడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, సుదీర్ఘ ప్రజాసేవా జీవితం కలగాలని, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పూల నాగరాజు ఆకాంక్షించారు.

## ఐదు నెలలుగా జీతాలు లేవు.. ఇక సహించేది లేదు

**-నీలకంఠాపురం శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికులు సెప్టెంబర్ 20 నుంచి నిరవధిక సమ్మె**

**-ఏసీ గదుల్లో పాలకుల నిర్ణయాలు.. ఖాళీ కడుపులతో కార్మికుల విధులు**




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :** ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకుండా, పీఎఫ్--ఈఎస్ఐ బకాయిలను పరిష్కరించకుండా, ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ విమర్శించారు. ప్రజలకు తాగునీరు అందించే కార్మికుల కుటుంబాలు మాత్రం ఖాళీ కడుపులతో ఉండాల్సిన పరిస్థితి రావడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 20 నుంచి నీలకంఠాపురం శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతారని తెలిపారు. పీఏబీఆర్ డ్యామ్ వద్ద గురువారం పథకం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, కుటుంబాలను పోషించుకోవాల్సిన కార్మికులు ఐదు నెలలుగా జీతం లేకుండా పనిచేస్తుంటే, పాలకులు ఏసీ గదుల్లో కూర్చొని అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు నీళ్లు అందించే కార్మికుడి ఇంట్లోనే నీటి కంటే ముందుగా అన్నం కోసం ఆందోళన ఉండే పరిస్థితి రావడం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. చేసిన పనికి వేతనం అడగడం కార్మికుల హక్కు తప్ప దానం అడగడం కాదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపురం నియోజకవర్గాల పరిధిలోని సుమారు 900 గ్రామాలకు తాగునీరు అందుతుండగా, సుమారు 600 మంది కార్మికులు పథకాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఐదు నెలల వేతనాలు బకాయి ఉండటంతో పాటు 2025 సంవత్సరానికి ఒక్కో కార్మికుడికి రూ.22,000 బకాయి ఉందన్నారు. 2023 ఏప్రిల్ నుంచి 2026 సెప్టెంబర్ వరకు పీఎఫ్ బకాయిలు ఉన్నాయని, వేతనాల నుంచి ఈఎస్ఐ కోసం మినహాయింపులు చేస్తున్నప్పటికీ సంబంధిత ప్రయోజనాలు సక్రమంగా అందడం లేదని చెప్పారు. ఇటీవల తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఫేజ్-4 కార్మికుల వేతన కోతలను ఉపసంహరించి కోత విధించిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ చట్టం, ఏ నిబంధన ప్రకారం కార్మికులను తొలగించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వారిని తొలగించి అర్హతలేని కాంట్రాక్టర్లకు పథకాలను అప్పగించడం వల్ల కార్మికుల భద్రతతో పాటు పథకం నిర్వహణ కూడా ప్రమాదంలో పడుతోందని విమర్శించారు. ప్రజలకు నీళ్లు అందించే పథకానికే నీటి శుద్ధి వ్యవస్థలు సక్రమంగా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని నాగేంద్ర కుమార్ అన్నారు. 18 ఫిల్టర్ బెడ్లు పనిచేయడం లేదని, పథకం ప్రారంభమైనప్పటి నుంచి వాటిని మార్చలేదని, ఐదేళ్లుగా బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో లేదని తెలిపారు. ఫిల్టర్ హౌస్‌లో విద్యుత్ సమస్యలు, పనిచేయని ఫిల్టర్లు--మోటార్లు, స్టాండ్‌బై మోటార్ల కొరత, తరచూ విద్యుత్ అంతరాయాలు ఉన్నాయని చెప్పారు. సరైన లైటింగ్ లేక కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని, ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని తెలిపారు. పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు గడిచినా ప్రాథమిక నిర్వహణ సమస్యలు పరిష్కారం కాకపోవడం, మరోవైపు నిధుల కొరత పేరుతో కార్మికుల వేతనాలు నిలిపివేయడం పథకం నిర్వహణపై తీవ్ర అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంట్రాక్టర్ల ఎంపిక, పథకం నిర్వహణ, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "స్వర్ణాంధ్ర గురించి గొప్పగా చెప్పుకునే ముందు స్వర్ణాంధ్రను నిర్మించే కార్మికుడి ఇంట్లో పొయ్యి వెలుగుతోందా లేదా చూడాలి. ప్రజలకు తాగునీరు అందించే కార్మికుడికే ఐదు నెలలు జీతం లేకపోతే ఆ అభివృద్ధి ఎవరి కోసం?" అని నాగేంద్ర కుమార్ ప్రశ్నించారు. ఉరవకొండ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే తాగునీటి పథకం కార్మికులు నెలల తరబడి జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదన్నారు. సెప్టెంబర్ 20లోపు ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి బకాయి వేతనాలు చెల్లించాలని, పీఎఫ్--ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలని, తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వేతన కోతలను ఉపసంహరించాలని, పథకానికి అవసరమైన నిధులు కేటాయించి ఫిల్టర్ బెడ్లు, మోటార్లు, విద్యుత్, నీటి శుద్ధి వ్యవస్థలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సెప్టెంబర్ 20 నుంచి నిరవధిక సమ్మె ప్రారంభమవుతుందని, కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరి స్వామి, నారాయణస్వామి, రమేష్, వన్నూరు స్వామి, రాజా, నేసే ఎర్రిస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

**-మానవత్వం చాటుకున్న వివేకానంద సేవా సమితి సభ్యులు**

**ప్రత్తిపాడు,సెప్టెంబర్ 17 (కదిలించే వార్త) :** అనాథగా మృతి చెందిన వ్యక్తికి వివేకానంద సేవా సమితి సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథ వ్యక్తి మృతి చెందిన విషయం వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావుకు తెలియడంతో ఆయన ఆధ్వర్యంలో సమితి సభ్యులు స్పందించారు.ఏలేశ్వరం మండలం చిన్నింపేట గ్రామం సమీపంలోని జాతీయ రహదారి పక్కన సీపీఎం కర్మాగారం వద్ద మూడు రోజుల క్రితం అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని స్థానికులు గుర్తించారు.వెంటనే జాతీయ రహదారి అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో అతడిని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి వివరాలు,బంధువుల ఆచూకీ కోసం



పోలీసులు మూడు రోజులపాటు సామాజిక మాధ్యమాలు,వాట్సప్ గ్రూపుల ద్వారా సమాచారం అందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదు. దీంతో వివేకానంద సేవా సమితి సభ్యులు ముందుకు వచ్చారు.పోలీసు,పంచాయతీ సిబ్బంది సహకారంతో గురువారం ప్రత్తిపాడు స్మశానవాటికలో మృతదేహాన్ని ఖననం చేశారు.ఈ



కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాండ్రంకి రామకృష్ణ,కానిస్టేబుల్ కాళీ, వివేకానంద సేవా సమితి సభ్యులు అడపా శివప్రసాద్,దాసరి కృష్ణ, మూరా రాజశేఖర్,శాలా మల్లికార్జునరావు,పంచాయతీ సిబ్బంది వాసా చిన్నారావు,వాతాడ మల్లేష్,మూరా ప్రసాదరావు,మూరా రాంబాబు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో అంగరంగ వైభవంగా శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు

**కిర్లంపూడి,సెప్టెంబర్ 17 (కదిలించే వార్త) :** శిల్పకళ,సృజనాత్మకత,శ్రమకు ప్రతిరూపమైన దేవశిల్పి శ్రీ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవ వేడుకలను కిర్లంపూడి మండల విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన కిర్లంపూడిలో కొలువై ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో ఉదయం నుంచి స్వామివారికి పంచామృత అభిషేకాలు,ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ విశ్వకర్మ సమస్త విజ్ఞానానికి సృష్టికర్తగా భావించబడుతున్నారని తెలిపారు.విశ్వకర్మ జయంతి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని,తమ ఉనికికి,వృత్తి గొప్పతనానికి నిదర్శనమన్నారు.తమ పూర్వీకులు చేతి నైపుణ్యంతో సమాజానికి ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు.ఆధునిక కాలంలోనూ విశ్వబ్రాహ్మణ సమాజానికి చెందిన యువత ఆ నైపుణ్యాన్ని కాపాడుకుంటూనే చదువుతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మండల విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు గానుగుల శ్రీనివాసరావు లక్ష్మి, కొత్తల శ్రీను సునీత, వానపల్లి గంగరాజు నూకామణి,బసవేశ్వరపు అచ్చిరాజు కామాక్షి,పట్నాల త్రిమూర్తులు విజయదుర్గ దంపతులు పంచబ్రహ్మలుగా పీటలపై



ఆసీనులై అంగరంగ వైభవంగా శ్రీ విశ్వకర్మ యజ్ఞాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తల వీరప్రసాద్,జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తిలి వీరబ్రహ్మం,లక్కోజు శివరామకృష్ణ,దివిలి అచ్చారావు,దివిలి సుబ్రహ్మణ్యం,పట్నాల గంగరాజు,అరట్లకట్ల శ్రీను, జొన్నకోటి లోవ,కిల్లంపల్లి అప్పలాచార్యులు,లక్కోజు పెదలోవ,శలపాక శివప్రసాద్, నాగోజు శివ తదితరులతో పాటు మండల నలుమూలల నుంచి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు,మహిళలు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# సేవా కార్యక్రమాలతో మోదీ జన్మదిన వేడుకలు

**-సీఎండీ లేఅవుట్‌లో కంబాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**-ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ కాకినాడ జిల్లా ఇంచార్జ్ ఆకుల శ్రీధర్**

**-రక్తదానం చేసిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు**

**గోకవరం సెప్టెంబర్ 17 (కదిలించే వార్త)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం--తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు , జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, సంజీవని వాలంటరీ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ కాకినాడ జిల్లా ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్,యువ మోర్చా జిల్లా ఇంచార్జ్ మాదేపల్లి కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆకుల శ్రీధర్, కళ్యాణ్ కి కంబాల శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఆకుల శ్రీధర్, కంబాల శ్రీనివాసరావు కళ్యాణ్ కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.కంబాల శ్రీనివాసరావు,కళ్యాణ్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు శిఖరం పాల్గొని, రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గోకవరం సీఎండీ లేఅవుట్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయంమన్నారు.కంబాల పిలుపు మేరకు అభిమానులు కార్యకర్తలు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్ని రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.మూడు నియోజకవర్గంల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.అలాగే నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయనను స్ఫూర్తిగా తీసుకోని, కంబాల శ్రీనివాసరావు చేసిన సేవ కార్యక్రమాలను అభినందించారు.నరేంద్ర మోడీ దేశానికి శ్రీరామరక్ష అన్నారు.అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు.రక్తదానం అత్యంత విలువైన మానవతా సేవ అని, మనం స్వచ్ఛందంగా అందించే రక్తం ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం రక్తదానం చేసిన డోనర్స్ కి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు,



# కొండలను గుండ చేసే పనిలో మట్టి మాఫియా



**-226 ఎకరాల కొండపై అక్రమ తవ్వకాలు**

**-అనుమతులపై అనేక ప్రశ్నలు**

**-ప్రభుత్వ ఆదాయానికి ఎంత నష్టం**

**-తనిఖీలు నిర్వహించిన జాతీయ హరిత ట్రిబ్యునల్ బృందం**

**-7 ప్రోక్లైన్ మిషన్లు సీజ్.. కేసు నమోదు**

**-భారీ యంత్రాలతో మట్టి, గ్రావెల్ తరలింపు**

**గండేపల్లి సెప్టెంబర్ 17 (కదిలించే వార్త) :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామేశ్వరంపేట ప్రాంతంలో కొండ భూముల్లో జరుగుతున్న మట్టి, గ్రావెల్ తవ్వకాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 202/3 సుమారు 226 ఎకరాల విస్తీర్ణంలో కొండ ప్రాంతం ఉండగా, భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వకాలు చేపట్టి మట్టి, గ్రావెల్‌ను తరలిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు ఎత్తైన కొండలుగా కనిపించిన ప్రాంతం ప్రస్తుతం భారీ తవ్వకాలతో రూపురేఖలు కోల్పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం రోజుల తరబడి భారీ యంత్రాలతో తవ్వకాలు జరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో వాహనాల్లో మట్టి, గ్రావెల్‌ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని చెబుతున్నారు. ఇంత పెద్ద స్థాయిలో పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులకు సమాచారం లేకుండా ఉండటం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా..? ఉంటే వాటి పరిధి ఎంత..? అనుమతించిన పరిమాణం కంటే ఎక్కువగా తవ్వకాలు జరిగాయా..? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. తవ్వకాల ప్రాంతం విస్తీర్ణం, ఇప్పటివరకు తొలగించిన మట్టి, గ్రావెల్ పరిమాణం, తరలించిన వాహనాల సంఖ్య, రవాణా చేసిన ప్రాంతాలు, సంబంధిత పత్రాలు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరగాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**-ఏడు ఎక్స్‌కవేటర్లు సీజ్.. కేసు నమోదు**



తాజాగా మైన్స్ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. డీడీ మైన్స్ బి. అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు మైన్స్ శాఖ సాంకేతిక సిబ్బంది సత్యతేజ, రవీంద్ర తనిఖీలు నిర్వహించి ఏడు భారీ ప్రక్రియలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించినట్లుగా తెలుస్తుంది. అనంతరం సీజ్ చేసిన యంత్రాలను తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

అధికారుల తాజా చర్యతో తవ్వకాల వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది. అయితే యంత్రాలను సీజ్ చేయడం, కేసు నమోదు చేయడంతోనే వ్యవహారం ముగియకూడదని స్థానికులు అంటున్నారు. అసలు తవ్వకాలు ఎంతకాలంగా జరుగుతున్నాయి? ఇప్పటివరకు ఎంత మట్టి, గ్రావెల్ తవ్వారు? ఎన్ని వాహనాల్లో తరలించారు? ఎక్కడికి తరలించారు? ఎవరికి విక్రయించారు? ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు, ఆదాయం ఎంత? అనే అంశాలను కూడా అధికారులు వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**-గతంలోనూ తనిఖీలు జరిగాయా..? మళ్లీ తవ్వకాలు ఎలా మొదలయ్యాయి?**

తమ ప్రాంతానికి గతంలో కూడా విజిలెన్స్, మైనింగ్ తదితర శాఖల అధికారులు వచ్చి తనిఖీలు నిర్వహించారని, అధికారులు వచ్చిన సమయంలో తవ్వకాలు నిలిచిపోయి వారు వెళ్లిపోయిన తర్వాత మళ్లీ ప్రారంభమవుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. గతంలో కేసులు నమోదయ్యాయా? యంత్రాలు సీజ్ చేశారా? జరిమానాలు విధించారా? తవ్వకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారు? అప్పట్లో తీసుకున్న చర్యలేమిటి? అనే వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని వారు కోరుతున్నారు.

అయితే స్థానికంగా వినిపిస్తున్న కొన్ని ఆరోపణలు, ప్రచారంలో ఉన్న మాటలకు అధికారిక నిర్ధారణ లేదని స్పష్టం కావాల్సిన అంశమని చెప్పాలి. సంబంధిత శాఖల రికార్డులు, అనుమతులు, భూ వివరాలు, తవ్వకాల స్థల పరిశీలన ఆధారంగానే వాస్తవ పరిస్థితి



తేలాల్సి ఉంది.ఒకప్పుడు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున కొండలు కనిపించేవని, ప్రస్తుతం వాటి ఆకారం, ఎత్తు, విస్తీర్ణం గణనీయంగా మారిపోయిందని స్థానికులు చెబుతున్నారు. సహజ కొండ ప్రాంతాలు భారీగా తొలగిపోతే భూగర్భ జలాలు, వర్షపు నీటి ప్రవాహం, నేల కోత, పర్యావరణ సమతుల్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "రేపటి తరానికి ఇక్కడ కొండలు ఉండేవని చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందేమో" అంటూ కొందరు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**-సమగ్ర సర్వేతో వాస్తవాలు వెలుగులోకి తేవాలి**

226 ఎకరాలుగా చెబుతున్న కొండ ప్రాంతాన్ని అధికారిక రికార్డులతో సరిపోల్చి భూ సర్వే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఉన్న భూభాగం, ప్రస్తుతం ఉన్న పరిస్థితిని పోల్చి చూస్తే తవ్వకాల పరిమాణంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. తవ్వకాల ప్రాంతం, అనుమతుల వివరాలు, తవ్విన మట్టి--గ్రావెల్ పరిమాణం, రవాణా పత్రాలు, వాహనాల వివరాలు, గతంలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మట్టి తవ్వకాలు ఎత్తేదుగా జరుగుతున్నాయని, ఈ త్రవ్వకాలను ఆపే ప్రయత్నం ఎవరు చేయరా అని ప్రజల వాపోతున్నారు.గతంలో తవ్వకాలు జరిగిన తీరుపై కూడా పూర్తిస్థాయి విచారణ జరుగుతుందా..? ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందా..? పర్యావరణానికి జరిగిన నష్టాన్ని ఎలా అంచనా వేస్తారు..? అన్న ప్రశ్నలకు అధికారుల నుంచి స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. మొత్తంగా రామేశ్వరంపేట కొండ ప్రాంతంలో జరుగుతున్న తవ్వకాలపై సమగ్ర విచారణతో వాస్తవాలు వెలుగులోకి రావాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి





-ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా 'స్వచ్ఛతా హి సేవా' ర్యాలీ
-ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
-ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాధ్యం.. ఎమ్మెల్యే
-స్వచ్ఛతా హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.. ఎంపీ అంబికా

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**

ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవా' ర్యాలీలో ఆయన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులు, సిబ్బంది స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పరిశుభ్రతపై టవర్ క్లాక్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, వికసిత భారత్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 30రోజులపాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి 3వ శనివారం విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టేలా చూస్తున్నారన్నారు. ఒక్కో శనివారం ఒక్కో థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కోటి 85లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే దాన్ని తీసివేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల ఉండిపోయిందని.. దీనిని పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 2లక్షల టన్నుల చెత్త తీసివేశామని.. త్వరలోనే మిగిలింది కూడా తీసి వేసి ఇక్కడ ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మిగిలిన స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నా.. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. నా ఇల్లు, నా వీధి, నా నగరం, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా ఉండాలనేది ప్రతి ఒక్కరిలో ఉంటేనే స్వచ్ఛ భారత్ సాధ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు గ్రామస్థాయి నుంచి జరుగుతాయని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్, ఎంహెచ్ వో రాజా రవీంద్ర , టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ టీడిపి కార్యాలయంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు







-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్
-దీపాలు వెలిగించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నేతలు

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**

అనంతపురం నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, టిడిపి, బిజెపి శ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు దీపాలు వెలిగించి ఆశీర్వాద్ కా దియా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ కేవలం భారతదేశానికే కాదు, ప్రపంచ దేశాలకే దిక్సూచిలా నిలిచారన్నారు. గత 12ఏళ్లుగా ఆయన అందిస్తున్న సుస్థిర పాలన, దేశానికి ఆయన చేస్తున్న సేవలు మరే నాయకుడు అందించలేదన్నారు. పేదరిక నిర్మూలన, దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి రంగాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత మోదీ కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజన్ పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి గతంలో దూసుకెళ్తోంది అని ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, నసీర్ అహ్మద్ పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ






-విద్యార్థుల వసతి, భోజనం, విద్యా సౌకర్యాలపై ఆరా తీసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యులు

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ ఆకస్మికంగా తనిఖీ చేసింది. కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే మహమ్మద్ నాసీర్ అహ్మద్, కమిటీ సభ్యులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలు, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యా వాతావరణం తదితర అంశాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వసతి గదులను పరిశీలించిన కమిటీ సభ్యులు వారికి అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ఆరా తీశారు. విద్యార్థుల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను నమోదు చేసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు. మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.

# తీవ్ర తాగునీటి సమస్యతో గిరిజనులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం

-DTWO శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించిన శివకుమార్ నాయక్ GVSS రాష్ట్ర అధ్యక్షులు

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**

భారతదేశంలోని అత్యంత కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాల్లో తాగడానికి మంచినీరు లేక చాలా దుర్భర పరిస్థితి గడుపుతున్నారు అంతేకాకుండా ఈ మధ్యకాలంలో తాగడానికి నీళ్లు కావాలంటే 2,3 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి బోరు బావుల్లో నీరు తెచ్చుకొని తాగవలసిన పరిస్థితి ఏర్పడింది రైతుల పరిస్థితి అయితే మరున్ని దారుణంగా ఉంది ప్రభుత్వం పేరుకే చెప్పుకోవడానికి ప్రాజెక్టులు గాని ప్రాజెక్టులు వలన ఇప్పటివరకు డ్యాములు చెరువులు నింపకపోవడం దారుణం పరిస్థితి మరింత విషమించకుండా తక్షణం ప్రభుత్వం తాగునీటి సమస్య తీర్చేపల్లిలో ఉండాలని జిల్లా యంత్రాంగం గిరిజన గ్రామాలపై శ్రద్ధ చూపి తక్షణం గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేలా చూడాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంక్షేమ



సంఘం నాయకులు రాజ్ కుమార్ నాయక్ ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాం

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్
--ప్రజలు సహకరించి అపశృతులు లేకుండా శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ముగించాలని సూచన
-నిర్దేశిత రూట్ల ద్వారా శోభాయాత్ర కొనసాగించి కేటాయించిన ప్రాంతాలలో నిమజ్జనం చేయాలి
-ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా... మతసామరస్యాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు




**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 17**

అనంతపురం నగరంలో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు... మరీ ముఖ్యంగా యువత పోలీసులతో సహకరించాలని కోరారు. ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. శోభాయాత్ర, నిమజ్జనం నేపథ్యంలో అనంతపురం పోలీస్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తులో భాగంగా పోలీసు సిబ్బందితో పాటు అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. క్రమ పద్దతిలో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని, సకాలంలో నిమజ్జన ప్రక్రియ జరిగేందుకు కమిటీల తరపున వాలంటీర్లను నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శోభాయాత్ర ప్రాంభం నుండే తగు జాగ్రత్తలు తీసుకుని ఇతరులకు ఇబ్బంది కల్గకుండా నగర పోలీసులు సూచించిన రూట్లలో కొనసాగాలన్నారు. బాణసంచా కాల్చడం చేయరాదన్నారు. అసాంఘిక శక్తులు, అల్లరిమూకలపై ప్రత్యేక నిఘా ఉంచామని... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు పాల్గొనే ప్రదేశాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. నిమజ్జనం ప్రదేశాలలో వద్ద పోలీసు సిబ్బందితో పాటు ఈతగాళ్లను, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని, ఫైర్ సర్వీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు

-శోభాయాత్ర పోలీసుల సూచనలు ..
-అధిక శబ్దం కలిగించే డిజేలను వాడకండి... ఉల్లంఘిస్తే చర్యలు
-ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి, రహదారులపై వాహనాలను అడ్డుగా నిలపవద్దు.
-నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు పాటించండి.
-మద్యపానం చేసి వేడుకల్లో పాల్గొనవద్దు.

చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి ప్రార్థనా మందిరాల వద్ద మతసామరస్యానికి దెబ్బతీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలిసామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు.. 18.09.2026 తేదీన వినాయక విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు సందర్బంగా అనంతపురము నగరంలో నిర్ణయించిన రూట్ మ్యాప్ ఇదే... రూట్ నెం.1: తాడిపత్రి బస్ స్టాండ్ -- బసవన్నకట్ట – సూర్యనగర్ సర్కిల్ – సప్తగిరి సర్కిల్ వీటితో పాటుగా జీమీఖ, కలెక్టరేట్ వైపు వచ్చే విగ్రహాలు కూడా సంఘమేష్ సర్కిల్ మీదుగా సూర్య నగర్ సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, సప్తగిరి సర్కిల్ చేరుకుంటారు. అలాగే హౌసింగ్ బోర్డు, విద్యుత్ నగర్ సర్కిల్, నాయక్ నగర్, ఆదర్శ నగర్ వైపు విగ్రహాలు, అశోక్ నగర్, సాయి నగర్ ల ద్వారా నేరుగా సప్తగిరి సర్కిల్ వద్ద జాయిన్ అవుతారు. రూట్ నెం.2 : ఒకటవ రోడ్డు నుండి ఆరవ రోడ్డు వరకు మరియు రామచంద్ర నగర్ వైపు నుండి వచ్చే విగ్రహాలు సైఫుల్లా ఫ్లై ఓవర్ బ్రిడ్జ మీదుగా శ్రీకంఠం సర్కిల్ వద్ద జాయిన్ అయ్యి, చీ= సర్కిల్, టవర్ క్లాక్, ్రాజ ఫ్లై ఓవర్ బ్రిడ్జ మీదుగా నడిమివంక చేరుకుంటారు. రూట్ నెం.3: రుద్రంపేట, రామ్ నగర్, లక్ష్మినగర్, శ్రీంగర్ కాలనీ ల వైపు నుండి వచ్చే విగ్రహాలు రామ్ నగర్ ఫ్లై ఓవర్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్, తెలుగుతల్లి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్ వద్ద జాయిన్ అవుతారు. నిమజ్జన ప్రదేశాలు : 1) ఆత్మకూరు మండలం, పంపనూరు ఎచీూా కెనాల్ వద్ద (4 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు) 2) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి అక్కమ్మ గార్ల గుడి వద్ద గల చెక్ డ్యామ్ వద్ద (4 అడుగుల లోపు ఎత్తు కలిగిన విగ్రహాలు) 3) అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి న్యూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ వద్ద (4 అడుగుల లోపు ఎత్తు కలిగిన విగ్రహాలు). గణేష్ నిమజ్జనం నేపథ్యంలో...నగరంలో ట్రాఫిక్ మల్లింపు అనంతపురం నగరవాసులకు మరియు బయట నుంచి వచ్చు వాహనదారులకు లియజేయడమేమనగా ... రేపటి దినము అనగా 18/09/2026 వ తేదీ ఉదయం నుండి 6.00 నుండి 19/09/2026 ఉదయం 6.00 గంటల వరకు గుత్తి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు మిర్చి యార్డ్, మీదుగా ఆర్టీసీ బస్టాండు వైపు వెళ్లాలి తాడపత్రి వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వెళ్లాలి కళ్యాణదుర్గం, బళ్లారి, రుద్రంపేట వైపు నుండి వచ్చు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు తపోవనం మీదుగా తడికలేరు,గుత్తి రోడ్,మిర్చి యార్డ్, మీదుగా వెళ్ళవలసిందిగా తెలపడం అయినది. కావున వాహనదారులు అందరూ సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి...

## విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

-ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రూ.1.50లక్షల సాయం
-నీట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే సునీత




**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**

నాలుగేళ్ల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో ఆర్థిక సాయం అందింది. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన కురుబ ఓబులపతి 4సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎమ్మెల్యే సునీత తీసుకెళ్లారు. అయన తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష 50వేల రూపాయలను మంజూరు చేశారు. ఎమ్మెల్యే సునీత అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఓబులపతి భార్య కురుబ లక్ష్మీదేవికి చెక్కును అందజేశారు. చెక్కును అందుకున్న లక్ష్మీదేవి ఇతర కుటుంబసభ్యులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే సాయం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ రెండేళ్లలో ఎంతో మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలతో పాటు సామాన్య ప్రజల్ని ఆదుకున్నారన్నారు. మరోవైపు నీట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే సునీత అభినందించారు. రాప్తాడు మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పంపు ఇంద్రశేఖర్ కుమారుడు పంపు మనుకృష్ణ నీట్ పరీక్ష నందు 3196వ ర్యాంక్ సాధించాడు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు వైద్య విద్యను అభ్యసించడానికి అనుమతి పొందాడు. మనుకృష్ణ ఎమ్మెల్యే సునీతతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా.. ఆమె అతన్ని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్ లో వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవలందించాలని సూచించారు.

## విశ్వకర్మ భగవానుడు ఈ సృష్టికి మూలం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

-నగరంలో ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు
-బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా
-మానవ నాగరికతలో విశ్వబ్రాహ్మణుల పాత్ర కీలకమన్న దగ్గుపాటి
-విశ్వకర్మ పేరుతో చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నారన్న ఎంపీ
-విశ్వకర్మ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరిన విశ్వబ్రాహ్మణులు







**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**
విశ్వకర్మ భగవానుడు ఈ సృష్టికి మూలమని.. మనిషి నాగరికతలో విశ్వబ్రాహ్మణుల పాత్ర ఎంతో ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నగరంలోని పాతూరులో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా నగరంలోని విశ్వబ్రాహ్మణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా స్వయంగా బైక్‌లు నడుపుతూ విశ్వబ్రాహ్మణుల్లో ఉత్సాహాన్ని నింపారు. “జై విశ్వకర్మ”, “విశ్వకర్మ భగవాన్ కీ జై” అంటూ విశ్వబ్రాహ్మణులు చేసిన నినాదాలతో నగర వీధులన్నీ మారుమ్రోగాయి. ర్యాలీ అనంతరం జగద్గురు విరాట్ విశ్వకర్మ భగవానుడి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, శిల్ప, కళా రంగాల్లో రాణిస్తున్న విశ్వబ్రాహ్మణులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ఈ సృష్టికి మూలమన్నారు. ఆయన ఐదుగురు సంతానమైన మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞుల ద్వారానే ఈ సమాజానికి అవసరమైన ఇనుము, కలప, రాగి, శిల, బంగారం వంటి పంచ వృత్తులు లభించాయన్నారు. మానవ నాగరికత నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారు లేకపోతే సమాజ గమనం లేదు, దేశ ప్రగతి లేదన్నారు. ప్రధాన మంత్రి జన్మదినం కూడా ఈ రోజు కావడం విశేషమన్నారు. విశ్వబ్రాహ్మణులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విశ్వకర్మ సృష్టికి మూలమని..అందుకే దీనిని గుర్తించిన ప్రధాన మంత్రి మోదీ ఒక పండుగగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారన్నారు. శ్రమించే కార్మికుల కోసం, చేతి వృత్తుల వారి కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పేరుతో సహకారం అందిస్తున్నారన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి, వారి కళలను, వృత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా కృషి చేస్తామని ఎంపీ చెప్పారు. మరోవైపు లాయర్ గురుప్రసాద్, రంగాచారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని బీజేపీ పాలిత ప్రాంతాల్లో సెలవు దినంగా ప్రకటించారని.. ఇక్కడ కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కాబట్టి.. సెలవు దినంగా ఇవ్వాలని కోరారు. అలాగే ఇటీవల స్వర్ణకారులు, కంసలి, కమ్మరి, వడ్రంగి వారు కష్టాల్లో ఉన్నారని.. వారికి చేయూతనివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,17:**
శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భగవాన్ విశ్వకర్మ విశ్వానికి మొదటి ఆర్కిటెక్ట్ అని, దేవతలకు అవసరమైన దివ్య ఆయుధాలను సమకూర్చిన మహనీయుడని కొనియాడారు. నేటి ఆర్కిటెక్ట్‌లు, చేతివృత్తుల వారందరికీ ఆయన ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. ‘పీఎం విశ్వకర్మ’ పథకానికి సంబంధించి అర్హులైన వారు సరైన విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లోపాలు ఏవైనా ఉంటే సరిచేసి లబ్ధి చేకూరేలా చూసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.కంసాలి తదితర విశ్వకర్మ వృత్తుల వారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విశేష సేవలందిస్తూ సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పభుత్వ పథకాల్లోని దరఖాస్తు ప్రక్రియపై అవగాహన పెంచుకుని, అర్హులందరూ లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ,బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణ,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను,శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ శ్రీనివాసులువివిధ వర్గాల కమ్యూనిటీ నాయకులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో ఒక్క మైనార్టీ కళాశాల లేదు





-ఏపీ అసెంబ్లీ మైనార్టీల సంక్షేమ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
-ఎస్కే యూనివర్సిటీలో మైనారిటీల సంక్షేమ కమిటీ సమావేశం
-మైనార్టీలకు కళాశాలు, వసతి గృహాలు నిర్మించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**
ఇంత పెద్ద అనంతపురం జిల్లాలో నేటికీ ఒక్క మైనార్టీ జూనియర్ లేదా డిగ్రీ కళాశాల లేకపోవడం మైనార్టీల వెనుకబాటుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైస్-ఛాన్సలర్ మరియు ఉన్నతాధికారులతో జరిగిన ఏపీ అసెంబ్లీ మైనార్టీల సంక్షేమ కమిటీ అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో మైనార్టీ విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన విద్యా, వసతి సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుంటూరు వంటి అభివృద్ధి చెందిన జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లా విద్యా రంగంలో ఎంతో వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో మైనార్టీ విద్యార్థుల కోసం కనీసం ఒక్క ప్రభుత్వ వసతిగృహం కూడా నిర్మించకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మైనార్టీల సంక్షేమ కమిటీ ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకొని, తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో రాష్ట్ర





విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సమూల మార్పులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ప్రస్తావించారు. “రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగుపరిచేందుకు మంత్రి నారా లోకేష్ అనునిత్యం శ్రమిస్తున్నారు. కేవలం డిగ్రీలు అందుకోవడం మాత్రమే కాకుండా, పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కళాశాలల్లో సరికొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. విద్యార్థులు చదువు పూర్తి కాగానే నేరుగా ఉద్యోగాల్లో స్థిరపడేలా మంగళగిరిలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేశారని వెల్లడించారు. స్వయంగా జపాన్ దేశ పర్యటనకు వెళ్లి, అక్కడి విద్యా విధానాలు మరియు సాంకేతికతను పరిశీలించిన తర్వాతే మంత్రి లోకేష్ రాష్ట్రంలో ఇలాంటి అత్యుత్తమ ఉపాధి ఆధారిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా విప్లవాన్ని నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం, అనంతపురం జిల్లాలోని మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇక్కడ తక్షణమే ప్రత్యేక విద్యా సంస్థలు, హాస్టల్ వసతులను కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ వేదికగా కోరారు.

## శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ..







-విశ్వవిద్యాలయం మరియు జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించిన కమిటీ..

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గురువారం అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విశ్వవిద్యాలయం మరియు జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును కమిటీ సమీక్షించింది. గుంటూరు ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ నేతృత్వంలో సభ్యులు నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా సెనేట్ హాలులో విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందితో కమిటీ సభ్యులు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ డా.ఇ.రమేష్ బాబు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమ కమిటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సమ్మిళిత విద్యను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని అన్నారు. మిజోరం విశ్వవిద్యాలయంలో 22 సంవత్సరాల పాటు పనిచేసిన తన అనుభవాన్ని గుర్తుచేస్తూ, విభిన్న సాంస్కృతిక, భాషా, జాతి నేపథ్యాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందన్నారు. భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని పేర్కొంటూ, వివిధ రంగులు, రకాల పుష్పాలతో రూపొందిన పూలమాలను భారతదేశంతో పోల్చారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 45 సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందని, ప్రస్తుతం సుమారు 3,500 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయం విద్యను అందిస్తోందని, వీరిలో గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో నివసిస్తున్నారని ఉపకులపతి తెలిపారు. అనంతపురం విద్యా, పారిశ్రామిక, పారిశ్రామికవేత్తల కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఈ ప్రాంతంలో ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యలోకి ప్రవేశిస్తున్న విద్యార్థుల్లో గణనీయమైన సంఖ్యలో మొదటి తరం విద్యార్థులు ఉన్నారని, వికసిత్ భారత్ ఏ2047, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ జ్యోతి కుమార్ అన్నారు. ాఖఖకి సుమారు 95 అనుబంధ కళాశాలలు ఉన్నాయని, విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో సుమారు 55 శాతం మంది మహిళలు ఉన్నారని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు విలువైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఉన్నత విద్య ద్వారా విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన జ్ఞానం, నైపుణ్యాలు కూడా అందించాల్సిన అవసరం ఉందని ఉపకులపతి పేర్కొన్నారు. మారుతున్న పారిశ్రామిక, ఉపాధి అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను రూపొందించాలని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహికత, ఉపాధి సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన సూచించారు. డా. బి.ఆర్. అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం విద్య, సామాజిక అభివృద్ధి, దేశ నిర్మాణానికి అందించిన స్ఫూర్తిదాయక సేవలను ఉపకులపతి గుర్తుచేశారు. విద్యార్థులు విస్తృతంగా పఠనం చేయాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశ భవిష్యత్తుకు అర్థవంతమైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. - కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, సమాజ పరివర్తనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, దేశ అభివృద్ధికి విద్య ప్రాథమిక ఆధారమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు సమాజంలోని అన్ని వర్గాల నిరంతర, సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ప్రస్తుత పోటీ వాతావరణంలో కేవలం విద్యార్హతలు మాత్రమే సరిపోవని, విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, ఇతర సాఫ్ట్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, ఔత్సాహికతను ప్రోత్సహించి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహ సౌకర్యాలు సహా వివిధ సంక్షేమ చర్యలను అమలు చేస్తోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు సాగాలని, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితర రంగాలతో పాటు అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలని సూచించారు. - ఈ సందర్భంగా మైనారిటీల సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ విధానాల అమలుపై సమావేశంలో స్వీకరించిన సూచనలు, అభిప్రాయాలను కమిటీ పరిశీలించి, తగిన సిఫారసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పిస్తుందని ఆయన తెలిపారు. - అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో మైనారిటీ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రత్యేక మైనారిటీ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, మైనారిటీ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలతో పాటు వసతి గృహాల ఏర్పాటును పరిశీలించాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఉద్యానవనం, ఆహార శుద్ధి, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన



తెలిపారు. రానున్న సంవత్సరాల్లో పలు పరిశ్రమలు, పెట్టుబడి ప్రాజెక్టుల ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో కూడా అభివృద్ధి జరుగుతోందని, బోధనా రంగంతో సహా వివిధ రంగాల్లో నియామకాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. - నంద్యాల ఎమ్మెల్సీ కాంట్రాక్టర్ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యే కీలకమని, రాష్ట్రం, దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. - ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం (జజుణవీ) కార్యకలాపాలపై కూడా చర్చించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం జజుణవీ యాప్, వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్న కోచింగ్, మార్గదర్శక కార్యక్రమాల గురించి తెలుసుకుని, విద్యార్థులు ఈ ఉపయోగకరమైన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

**-మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం :**

- అనంతరం ఉపకులపతి సమావేశ మందిరంలో మైనారిటీలకు సంబంధించిన ప్రవేశాలు, నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనల అమలుపై కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించింది. విశ్వవిద్యాలయ అధికారులు సంబంధిత రికార్డులను కమిటీకి సమర్పించి, సభ్యులు కోరిన సమాచారం, వివరణలను అందించారు. - కమిటీ సభ్యులు SKUలోని అటల్ ఇన్క్యుబేషన్ సెంటర్ (AIC) కార్యకలాపాల గురించి తెలుసుకుని ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ూ×జ-ాఖఖ సీఈఓ చంద్రమౌళి ఇన్క్యుబేషన్ సెంటర్ కార్యకలాపాలు, స్టార్టప్‌లు, విజయాలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న సహాయ సహకారాలను కమిటీకి వివరించారు. విద్యార్థులు, యువ ఆవిష్కర్తల్లో ఆవిష్కరణ, ఔత్సాహికత, స్టార్టప్‌ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు AIC-SKU చేపడుతున్న కార్యక్రమాలను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమం విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహికత, ఉపాధి మరియు మైనారిటీల సంక్షేమ చర్యలను మరింత బలోపేతం చేయడంపై చర్చలతో ముగిసింది.

# పధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సేవా కార్యక్రమం





**-మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ**
**-మోదీ జన్మదినాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలి హరీష్ బాబు**
**-విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తాం -- హరీష్ బాబు**

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17:--

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఇచ్చిన సూచనల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గురువారం ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ధర్మవరం పట్టణంలోని గుట్ట కిందపల్లి వద్ద ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని హరీష్ బాబు సందర్శించి అక్కడ ఇంటర్, డిప్లమా చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. అనంతరం దుర్గా నగర్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా, ఆయన స్ఫూర్తితో విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, సూచించారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు విద్యార్థుల విద్యాభ్యాసానికి కొంతమేర తోడ్పడాలనే ఉద్దేశంతో హాస్టళ్లలో నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్ష అని హరీష్ బాబు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, ధర్మవరం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రకాష్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, కుంచుపు నారప్ప, వేణు, అక్కులప్ప, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ జగరాజుపల్లి పాఠశాలలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్,17 :

భారత ప్రభుత్వ పాఠశాల విద్య, లిటరసీ కార్యదర్శి మరియు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సెప్టెంబర్ 18వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు జగరాజుపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ (KGBV) పాఠశాలలను సందర్శించనున్నారు.ఈ నేపథ్యంలో, పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు మరియు ముందస్తు ఏర్పాట్లను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూళ్లలో జరుగుతున్న వివిధ పనులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు మరియు పాఠశాల ప్రిన్సిపాళ్లకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రముఖ అధికారుల రాకను పురస్కరించుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కేజీబీవీ కార్యదర్శి దేవానందరెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ఎస్పీడీ రవీంద్రనాథ్ రెడ్డి, కడప పాఠశాల విద్య ఆర్జేడీ కే. శ్యాముల్, జిల్లా విద్యాశాఖాధికారి (DEO) కృష్ణప్ప తదితర అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా గణపతి నిమజ్జనం మంత్రి

**-మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో రెండేళ్లుగా గణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు**
**-రెండు భారీ క్రేన్లు.. పటిష్ట పోలీసు బందోబస్తు.. ప్రశాంతంగా గణపతి నిమజ్జనం**
**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణపతి నిమజ్జనం నిర్వహిస్తున్నాం -- హరీష్ బాబు**

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17:--

ధర్మవరం పట్టణంలో గురువారం నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణేశ విగ్రహాలను వేలాది మంది భక్తులు భక్తి భావంతో ఊరేగింపుగా తీసుకువచ్చి నిమజ్జనం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిమజ్జనం కార్యక్రమం సురక్షితంగా, ప్రశాంతంగా జరిగేలా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సూచనలు, ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాలుగా ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా చేపడుతున్నామని తెలిపారు. భక్తులు తమ గణేశ విగ్రహాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితంగా నిమజ్జనం చేసుకునేలా ఈసారి కూడా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిమజ్జనం సౌకర్యార్థం చెరువు వద్ద రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు, పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన వీధులు, నిమజ్జన మార్గాలు, చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు, విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించి అమలు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం సాధించి అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని హరీష్ బాబు తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు. గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాలు నిమజ్జనంతో ప్రశాంతంగా ముగియడం సంతోషకరమని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు



పరస్పర సహకారంతో, శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. గణపతి నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన భక్తులకు, ప్రజలకు, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి హరీష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు.

# విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి పాలన

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**




పెనుకొండ, కదిలించే వార్త,సెప్టెంబర్, 17:

సువర్ణ లంకా నగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేతి వృత్తుదారులకు ఆర్థిక మేలు కలిగేలా పథకాలు రూపొందిస్తూ, అభినవ విశ్వకర్మగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు ఆద్యుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం సత్యయుగంలో దేవతల నివాసానికి స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివసించిన మయసభను విశ్వకర్మ నిర్మించారన్నారు. విశ్వకర్మ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. చేతి వృత్తుదారులకు సీఎం చంద్రబాబు అండగా ఉంటూ, గీత, వడ్డెర, చేనేత, ఇతర వృత్తులకు ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. అభినవ విశ్వకర్మ సీఎం చంద్రబాబు అని కొనియారు. తెలంగాణాలోని సైబరాబాద్ నగరం నిర్మించడమే కాకుండా రాజధాని అమరావతి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించేలా పోలవరం సహా పలు సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం నిలిపేలా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహానీయుల జయంతులను రాష్ట్ర పండగలుగా నిర్వహిస్తున్నారు. విశ్వకర్మ జయంతిని కూడా రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కింది స్థాయి కార్యకర్త నుంచి మా వరకు పార్టీలో అంతా సమానమే







**-అంతా కలిసి మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం**
**-ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు**
**-రాప్తాడు, చెన్నేకొత్తపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశం**
**-రాప్తాడులో లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీరామ్**
**-అన్న క్యాంటీన్ ను సందర్శించిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :

కింది స్థాయి కార్యకర్త నుండి మా వరకు పార్టీలో అంతా ఒక్కటేనని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు సంబంధించి వారు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా రాప్తాడు టీడీపీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం చెన్నేకొత్తపల్లిలో కూడా పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ఈనెల 22వ తేదీన రాప్తాడుకు రానున్నారని.. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, అలాగే మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించనున్నారని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ చెప్పారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభ, కార్యకర్తల సమావేశం జరగనుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమం మనకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంటుందన్నారు. రాప్తాడులో లోకేష్ పర్యటనకు ముందు ర్యాలీ ఉంటుందన్నారు. చెన్నేకొత్తపల్లిలో జరిగిన సమావేశంలో కూడా లోకేష్ పర్యటనగురించి చర్చించారు. చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ నెల 22వ తేదీన నారా లోకేష్ ఈ భవనాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుండి మా వరకు అందరూ ఒకటే.. అందరం సమానమేనని. పార్టీ కార్యక్రమం అనేది ప్రతి ఒక్కరి సొంత కార్యక్రమం అన్నారు. నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకొని, గ్రామాలలోని ప్రతి ఒక్క కిందిస్థాయి కార్యకర్తలను, అభిమానులను ఈ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. సమావేశం అనంతరం పరిటాల శ్రీరామ్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా నిర్వహించబోయే ర్యాలీ రూట్ మ్యాప్, సభాస్థలి, భోజన, విగ్రహాల ఏర్పాటు ప్రాంతాన్ని ఆయన క్షుణ్ణంగా చూశారు. సభకు వచ్చే వేలాది మంది ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా భోజన వసతులు, తాగునీరు మరియు వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై నాయకులకు, కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు మండల కేంద్రానికి చెందిన చెడిపోతుల వెంకటేష్ గత వారంలో అనారోగ్యానికి గురై మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రాప్తాడులోని 'అన్న క్యాంటీన్'ను సందర్శించారు. ఇక్కడ భోజన నాణ్యతపై ఆరా తీశారు. ఈ క్యాంటీన్ ఏర్పాటు వలన ఎంత వరకు ప్రయోజనం ఉందన్నది తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్..





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 17 :

– ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ద్వారక విల్లాస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజల్లో, వినియోగదారుల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏపీఎస్పిడిసిఎల్ అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు, వినియోగదారులు పాల్గొన్నారు. – ఈ సందర్భంగా ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి 19వ తేదీ పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ పథకానికి 5.75 శాతం వార్షిక వడ్డీతో ఆయా బ్యాంకుల ద్వారా రుణాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే నమోదైన సౌర ప్యానెల్ విక్రేతలు ఈ సమావేశంలో పాల్గొని మహిళా సంఘాలు మరియు వినియోగదారులకు ఈ పథక ప్రయోజనాలను వివరించనున్నారు. ప్రజల్లో అవగాహన పెంచి ప్యానెల్‌లను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం అన్నారు. అలాగే, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో ఉన్న 42 మంది వెండర్లకు ప్రతి నెల కనీసం 50 యూనిట్ల సౌర ప్యానెల్లు/ఇన్వర్టర్లు ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పన్ను తగ్గింపు వల్ల ప్రజలకు లభించే ఆర్థిక లబ్ధులను మరియు పర్యావరణ హితమైన సౌర విద్యుత్ వినియోగ ప్రయోజనాలను వివరించనున్నామన్నారు.

# శ్రీ వల్లభ గణపతి కల్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. శ్యామ్ ప్రసాద్

హిందూపురం, కదిలించే వార్త,సెప్టెంబర్,17:

హిందూపురం పరిధిలోని లేపాక్షి రోడ్డులో గల డి.బి. కాలనీ శ్రీ వల్లభ గణపతి ఆలయంలో నిర్వహించిన శ్రీ వల్లభ గణపతి స్వామివారి దివ్య కల్యాణోత్సవ మహోత్సవంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కి పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని, స్వామివారి ఆశీస్సులు జిల్లాపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున,హిందూపురం తహశీల్దార్ వెంకటేశు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar, Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710